# ప్రతి రైస్ మిల్లరు ధాన్యం దిగుమతి చేసుకోవాలి




జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

2లో...

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రస్తుత సీజన్‌లో ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 6, నవంబర్ 2024 16 పేజీలు





2 లో..



# రవాణా శాఖలో రాచరికపు పాలన

**ఆ దారి అధికారులకు మాత్రమే**

**రవాణా శాఖ మంత్రి ఇలాకలోనే అధికారుల బరితెగింపు**

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: అధికారం ఉందనో, అండదండలు మెండుగా ఉన్నాయనో ఆ శాఖ అధికారులు బరితెగించి ప్రవర్తిస్తున్న తీరు అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. అధికారం ఉంటే ఏమైనా చేయచ్చు అనుకుంటున్నారో ఏమో గానీ వారు ప్రవర్తిస్తున్న తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఉన్న జిల్లా రవాణా శాఖ కార్యాలయం అధికారుల తీరు రాచరికపు, నియంత పాలనకు అద్దం పడుతోంది. అధికారులు మాత్రమే వెళ్ళడానికి వీలుగా ఒక రోడ్డున పూర్తిగా ఉపయోగిస్తున్నారు. ఆ రోడ్డులో ఎవరు వెళ్లకుండా ఎప్పుడు ఒక తాడు కట్టి ఉంటుంది.




2లో...

### కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దోచుకుంటే..

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోచుకుంటుంది

- రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారు
- మాజీ సర్పంచ్‌ల పట్ల బిఆర్ఎస్ ఆందోళన చేయడం చంపినోడే సంతాప సభ పెట్టినట్టుంది
- హిందూ దేవాలయాలపై వరుస దాడులు జరుగుతున్న నోరు మెదపని ముఖ్యమంత్రి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రుద్రంగి, ప్రభాతవార్త: కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దోచుకుంటే.. మూసీ పేరుతో కాంగ్రెస్ లక్షన్నర కోట్లు దోచుకుంటుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రూ.22లక్షల ఎంపీ లాడ్స్, ఉపాధి హామీ నిధులతో రుద్రంగి మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరై బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావులతో కలిసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

# అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు అందేలా పటిష్ట కార్యాచరణ

**దివ్యాంగులకు నిర్ధారణ శిబిరం, కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి వ్యవసాయ మార్కెట యార్డ్‌లో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని తనిఖీ చేశారు.

# అంగట్లో పోలీసుల నుండి.. ఆయుధాలు ఎత్తుకెళ్లిన ఘనత.. పిఎల్జిఏది

**మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి సమత**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారతదేశంలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను 2026 నాటికి కూకటి వేళ్లతో పెకిలించివేస్తామని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల 10 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం దేశ వ్యాప్తంగా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.



2 లో..

# కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దోచుకుంటే... మూసీ పేరుతో కాంగ్రెస్ దోచుకుంటుంది





మొదటి పేజి తరువాయి...

అనంతరం రుద్రంగి ఇలవేల్పు శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పేర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని, తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీకి ఈ విషయంపై మాట్లాడటం గానీ, పాదయాత్ర గానీ చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాకే తెలంగాణకు రావాలని అన్నారు. మూసీ ప్రక్షాళనను బిజెపి మొదటి నుంచి కోరుకుంటుందని, కానీ ఆ పేరుదతో పేదల ఇండ్లను కూల్చొద్దన్నదనే తమ డిమాండ్ అని అన్నారు. 15వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్ట్‌ను లక్షన్నర కోట్లకు పెంచి కమీషన్లు దండుకోవడానికి కాంగ్రెస్ చూస్తుందని, తెలంగాణ నిండా అప్పుల్లో మునిగిపోయిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చేందుకు గంటకు 3కోట్ల మిత్తి కట్టాల్సి వస్తోందని మీ మంత్రులే మొత్తుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, జీతాలు చెల్లించేందుకే ఇబ్బందిగా ఉందని చెబుతున్నారని, అలాంటప్పుడు మళ్లీ లక్షన్నర కోట్ల అప్పు తెచ్చి జనంపై రుద్దడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ సర్పంచ్‌ల పక్షాన బిఆర్ఎస్ ఆందోళన చేయడం చంపినోడే సంతాప సభ పెట్టినట్టుందని కేంద్ర మంత్రి అన్నారు. శంషాబాద్‌లో ఆంజనేయ స్వామి ఆలయంపై దాడి అమానుషమని, హిందూ ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్న సిఎం రేవంత్ రెడ్డి నోరు మాత్రం మెదపడం లేదని మండిపడ్డారు. హిందువులంతా ఏకమై రోడ్డెక్కె పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

# అంగట్లో పోలీసుల నుండి.. ఆయుదాలు ఎత్తుకెళ్లిన ఘనత.. పిఎల్జిఏది

మొదటి పేజి తరువాయి...





గడిచిన 20రోజుల్లో చత్తీస్‌ఘడ్ రాష్ట్రం దండకారణ్యంలో ప్రశాంత వాతవారణం నెలకొన్న తరుణంలో మూడు రోజుల క్రితం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని, సుక్మా జిల్లా జాగరగుండ వారసంతాలో (అంగట్లో) బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ జవాన్లపై, మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జి) సభ్యులు ఒక పథకం ప్రకారం మాటు వేసి, కత్తులతో దాడి చేసి, రెండు ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని ఎత్తుకెళ్లిన ఘనత పిఎల్జిఏదని, బస్తర్ దండకారణ్య సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత, మంగళవారం చత్తీస్‌ఘడ్‌లో విలేకరులకు లేఖ విడుదల చేసారు. ప్రభుత్వం, పోలీస్ బలగాలు, ఉపా వంటి చట్టాలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, పథకం ప్రకారంగా జైళ్లకు పంపిస్తున్నారని సమత తన ప్రకటనలో పేర్కొన్నారు. దండకారణ్యంలో బూటకపు ఎన్‌కౌంటర్లకు పోలీసులు పాల్పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మావోయిస్టు నేత సమత తమ లేఖలో ఆగ్రహం వ్యక్తం చేసారు. మావోయిస్టులపై అనుచిత తీవ్రంగా కొనసాగుతున్న ఈ సమయంలోను పోలీస్ జవాన్లపై దాడి చేసి, ఆయుదాలు ఎత్తుకెళ్లిన ఈ సంఘటన సంచలనం సృష్టించిందని మావోయిస్టు అధికార ప్రతినిధి సమత పేర్కొన్నారు. ఇది పిఎల్జిఏ విజయమని సమత వివరించారు. ఎత్తుకెళ్లిన ఆయుదాల ఫోటోను మావోయిస్టులు విడుదల చేయడం చర్చానీయంశంగా మారింది.

# రవాణా శాఖలో రాచరికపు పాలన

మొదటి పేజి తరువాయి...




ఎందుకంటే ఆ రోడ్డు ఆ శాఖ పెద్ద సారు, అధికారుల కోసం మాత్రమే తెరుచుకుంటుంది... అటుగా వాహనాలు రిజిస్ట్రేషన్,లైసెన్స్ ,ఇతర కార్యకలాపాల కోసం వెళ్ళే సామాన్య ప్రజల కోసం ఆ దారి తెరుచుకోదు.. అధికారుల కోసం మాత్రమే ఆ రోడ్డు తెరుచుకుంటుంది... అధికారులు తప్ప ఎవరైనా సరే వేరే రోడ్డు నుండి అక్కడే వాహనాలు నిలిపి రవాణా శాఖ కార్యాలయానికి చేరుకోవాల్సిందే.వికలాంగులు వచ్చినప్పటికీ కూడా కార్యాలయానికి డైరెక్ట్ గా వెల్లె రోడ్డు తెరవక పోవడం,అక్కడి అధికారులు,సిబ్బంది రాచరికపు, నియంత పాలనకి నిదర్శనంగా నిలుస్తోంది.... జీతాలు తీసుకునేది ప్రజల సొమ్ముతో కానీ వారికి మాత్రం ఆ దారి తలుపులు(అడ్డుగా కట్టిన తాడు) తెరుచుకోవు.....కార్యాలయానికి వచ్చే జనాలను మాత్రం ప్రధాన గేట్ దగ్గరే ఆపి ఎందుకు వచ్చారు అని నానా రకాల ప్రశ్నలు అడిగి,సంబంధిత పత్రాలు పరిశీలించి మాత్రమే లోపలికి అనుమతి ఇస్తున్నారు..అందులో తప్పు ఏమి ఉంది అనుకుంటున్నారేమో ఆది అంత మేము కేవలం పనుల కోసం వచ్చే వారిని మాత్రమే లోపలికి అనుమతి ఇస్తున్నామని కేవలం డబ్బా కొట్టుకోవడానికి మాత్రమే...ఎందుకంటే ఏజెంట్స్ ఎవరు లోపలికి వస్తాలేరు అని బయట కనిపించేలా చేయడం కోసం ఈ తతంగం అంతా.... ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న జిల్లా రవాణా శాఖ అధికారులు బరితెగించి కార్యాలయానికి వెళ్లి ప్రధాన రోడ్డును తాడుతో మూసివేయడం ఏమిటి అని ప్రశ్నించిన సామాన్య జనాలకు చేదు అనుభవం ఎదురైన ఘటనలు కోకొల్లలు...ఇంతజరుగుతున్న కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులు మాత్రం స్పందించకపోవడం కొసమెరుపు... రవాణా శాఖ మంత్రి ఇలకాలోనే ఇలా: సాక్షాత్తు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రవాణా శాఖ కార్యాలయానికి వెళ్ళే ప్రధాన రహదారి అధికారులు ముసివేస్తే, ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలో పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు... కరీంనగర్ జిల్లాలో రవాణా శాఖ అధికారుల బరితెగింపు పరోక్షంగా మంత్రి అండదండలు ఉన్నాయనే గుసగుసలు ప్రజల నుండి బాహాటంగానే వినిపిస్తున్నాయి..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మారిన సమయంలో అనతి కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ అధికారులను ప్రభుత్వం మార్చినప్పటికి వారి చేతివాటం మాత్రం తగ్గడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి... ఈ విషయామై జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం ను వివరణ కోరేందుకు పోన్ లో సంప్రదించగా.. ఆ దారి నుండి లారీలు లోపలికి రాకుండా మూసివేయడం జరిగిందనీ,కేవలం అధికారులు మాత్రమే లోపలికి వచ్చేందుకు అనుమతి ఉందని సమాధానమిచ్చారు.



## అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు

# అందేలా పటిష్ట కార్యాచరణ

మొదటి పేజి తరువాయి...





మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి వ్యవసాయ మార్కెట యార్డ్‌లో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నవంబర్ 5, 6, 7 తేదీల్లో జిల్లాలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక నిర్ధారణ శిబిరానికి వచ్చిన ప్రతి దివ్యాంగుడికి అర్హత మేరకు అవసరమైన ఉపకరణాలు అందేలా వివరాలు పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రతి రోజూ వడ్ల తేమ శాతం రికార్డు చేయాలని, ప్రమాణాల ప్రకారం 17శాతం తేమ రాగానే వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి వేణు గోపాల్, మార్కెట్ సెక్రటరీ పృథ్వీరాజ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ప్రతి రైస్ మిల్లరు ధాన్యం దిగుమతి చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి...

మంగళవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ముందుగా రా రైస్ మిల్లర్లు,బాయిల్డ్ రైస్ మిల్లర్లు తమ యొక్క సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రూల్స్ ప్రకారం 10 శాతం బ్యాంకు గ్యారంటీ రైస్ మిల్లర్లకు యధావిధిగా వర్తిస్తుందని తెలిపారు.గతంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో భాగంగా వారు చెప్పిన రూల్స్ ప్రకారం బ్యాంకు గ్యారెంటీ వర్తిస్తాయని తెలిపారు.అలాగే రైస్ మిల్లర్ గతంలో చెల్లించాల్సిన బకాయి బిల్లును చెల్లింపు చేస్తామని హామీ ఇచ్చారు.అందరి సహకారంతో ప్యాడి దిగుమతి కెపాసిటి బట్టి మిల్లర్లు రైతులకు ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,డిఎస్‌వో డిఎంవో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు

**- మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు**

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలంలోని పలు గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న... మామూళ్ళ మత్తులో అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు అంటున్నారు. వీణవంక మండలంలో ప్రభుత్వం ద్వారా నాలుగు మద్యం దుకాణాలకు నిర్వహించిన వేలం పాటలో వీణవంక మండల కేంద్రానికి రెండు దుకాణాలు, మండలంలోని చల్లూరు గ్రామంలో రెండు దుకాణాలను కేటాయించారు. మద్యం దుకాణాల వద్దనే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే షాప్ యజమానులు విక్రయించాల్సి ఉండగా గతంలో అనుమతి లేని బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయించారని వారు ఆరోపిస్తున్నారు. గతంలో ఎక్సైజ్ అధికారుల అండదండలతో ఈ దందా కొనసాగుతుండేది. ప్రస్తుతం మద్యం దుకాణ దారుల గ్రామాల్లోని అనుమతి లేని బెల్ట్ షాపులకు టోకు సంఖ్యలో విక్రయించగా గ్రామాల్లో బీరు పై 20 రూపాయలు, పావు సీసా పై 20, అర్ధ సీసా పై 40, ఫుల్ బాటిల్ పై 80 రూపాయల వరకు సుమారు మండలంలోని 150 బెల్ట్ షాప్ లు మద్యం దుకాణం దారుల అండదండలతో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్న సమాచారమున్న ఎక్సైజ్ అధికారులు నెలనెల మామూలు దండుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, వెంటనే అధిక ధరలను నియంత్రించక పోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని మద్యం ప్రియులు కోరుతున్నారు. దీని పై జమ్మికుంట ఎక్సైజ్ సిఐ ని ఫోన్ లో వివరణ కోరగా స్పందించ లేదు.

## జితేందర్‌రెడ్డి జీవిత కథపై సినిమా

**-జితేందర్‌రెడ్డి సినిమా ప్రివ్యూ షోకు భారీ స్పందన**

**-పట్టణంలో భారీ ర్యాలీ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ప్రాంతానికి చెందిన ముదుగంటి జితేందర్‌రెడ్డి జీవితం ఆధారంగా తెరకెక్కించిన జితేందర్‌రెడ్డి సినిమా ప్రివ్యూ షో మంగళవారం జగిత్యాల పట్టణంలోని బాలాజీ థియేటర్లో ప్రదర్శించారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి భారీ స్పందన లభించింది. ఈ సినిమాను జితేందర్‌రెడ్డి బాల్యమిత్రుడు అభిమానులు ఎబివిపి బిజెపి ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తిలకించారు. 1980 దశకంలో తీవ్రవాదులను ఎదిరించి జాతీయవాదాన్ని బలంగా చాటిచెప్పి వారి చేతిలోనే అమరుడైన జితేందర్‌రెడ్డి జీవితం ఆధారంగా ఈ సినిమాను ఆయన సోదరుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి నిర్మించారు. ఈనెల 8న విడుదల కానున్న ఈ సినిమా ప్రివ్యూ షో సందర్భంగా జగిత్యాల పట్టణంలో జితేందర్‌రెడ్డి అభిమానులు, బిజెపి ఎబివిపి కార్యకర్తలు బాణసంచా పేల్చుతూ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో నిర్వహించిన ఈ ర్యాలీ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## పదోన్నతిపై వెళుతున్న ప్రాజెక్ట్ అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్తా



రామగిరి మండల కేంద్రంలోని ఆర్.జి.త్రీ జి.యం. కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రామగుండం3 ఏరియాలోని ఓసిపి1 ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ, కార్పోరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న నలజాల రాధాక్రిష్ణను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుతో పాటు వివిధ గనులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓసిపి1 ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారిగా విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఓసిపి1 ఉపరితల గనికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడం, ఇటీవల జాతీయ స్థాయి 5 స్టార్ రేటింగ్ పురస్కారం అందుకోవడంలో ప్రాజెక్ట్ అధికారిగా వారి పాత్ర కీలకమన్నారు. కార్పోరేట్ ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎజిఎం పి.శ్రీనివాసులు, డి.జి.ఎం.లు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వరరావు, రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, ఏరియా సర్వే అధికారి డి.జనార్దనరెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అధికారులు ధూప్ సింగ్, నాగేశ్వరరావు, ఉదయ్ హరిజన్, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, కళ్యాణ్, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ను కలిసిన ఆర్.జి 3 జి.ఎం

రామగిరి ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ గా పదవీ బాధ్య తలను స్వీకరించిన డి.వేణు ను మంగళవారం రామగుం డం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ రామగుండం3 ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వారికి తెలియజేసి, ఏరియాలోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం సహాయ సహకారాలను అందించాలని వారిని కోరారు. వారితో పాటు ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గంజాయిని తరలిస్తుండగా ఇద్దరు యువకులను పట్టుకొని కేసు నమోదు

**- చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై శ్రీధర్‌రెడ్డి**

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం వెల్గొండ గ్రామంలో క్రాస్‌రోడ్ వద్ద సరైన సమాచారంతో బుగ్గారం, మండలం వెల్గొండ గ్రామానికి చెందిన గుజ్జేటి వంశీ, ధర్మపురికి చెందిన తుమ్మ ఉపేందర్ అను ఇద్దరినీ గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయిని బుగ్గారం పోలీసులు స్వాధీనపరచుకున్నారు. వివరాల్లోకి వెళితే వెల్గొండ గ్రామానికి చెందిన గుజ్జేటి వంశీ గత కొన్ని నెలల నుండి గంజాయి త్రాగుటకు బానిసై అదే పనిగా గంజాయి తరలించడానికి పూనుకున్నాడు. గంజాయిని తనకు కావాల్సినంత త్రాగి మిగితాది ఇతరులకు అమ్మేవాడు. ఈ క్రమంలో ధర్మపురికి చెందిన తుమ్మ ఉపేందర్‌తో పరిచయం ఏర్పడి ఇద్దరూ కలిసి వారికి కావాల్సినంత వినియోగించి మిగితాది తమ అవసరాలకు జల్సాలకు గంజాయిని ఇతరులకు అమ్మేవారు. అలా అమ్మే క్రమంలో బుగ్గారం పోలీసులు సరైన సమాచారాన్ని తెలుసుకొని మాటు వేసి వారిని వెల్గొండ క్రాస్‌రోడ్డు వద్ద అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు జరుగుతుంది.

## నేరాలు-దారుణాలు

## పోలీసు స్టేషన్ ముందు యువకుడి ఆత్మహత్యయత్నం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. కోరుట్ల పట్టణంలోని గంగపేట ప్రాంతానికి చెందిన షారుఖ్ అనే యువకుడు, అతని భార్య మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో షారుక్ భార్య తల్లి నజ్జు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. విచారణ కోసం పోలీసులు షారుక్ ను మంగళవారం పిలిపించగా, స్టేషన్ నుండి బయటకు వచ్చిన షారుక్ తన వద్ద ఉన్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్యయత్నం చేశాడు. షారుక్ ని గమనించిన పోలీసులు అతని అడ్డుకొని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పోచమ్మ తల్లి విగ్రహం ధ్వంసం.

ఓదెల,ప్రభాతవార్త



ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయంలో పోచమ్మ తల్లి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు సమాచారం తెలవగానే పోత్కపల్లి ఎస్ఐ జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోచమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని స్థానికులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి అన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని లొత్తునూర్ గ్రామానికి చెందిన లక్కం భాగ్యవ్వ(60)ను సోమవారం రాత్రి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందింది. గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ తెలిపిన వివరాల ప్రకారం లొత్తునూర్ గ్రామానికి చెందిన భాగ్యవ్వ గ్రామంలో రోడ్డు దాటుతుండగా పల్లపు వెంకటస్వామి మోటార్ సైకిల్‌పై అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న భాగ్యవ్వను ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పగా చికిత్స పొందుతూ మృతి చెందిందని ఆమె బంధువు లక్ష్మీనారాయణ, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చేపలు పట్టేందుకు వెళ్లి మత్స్యకారుడి మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :




చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారుడిని చేప బలంగా ఛాతీలో తాకడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గొల్లపల్లి మండలంలోని చందోళి గ్రామంలో చోటుచేసుకుంది. చందోళి గ్రామానికి చెందిన నారవేణి తిరుపతి(38) తన స్నేహితులతో కలిసి చందోళి చెరువులో చేపలు పట్టేందుకు గత నెల 30వ తేదిన వెళ్లారు. చేపలు పడుతుండగా అందులో నుంచి వచ్చిన ఒక చేప ఎగిరి వచ్చి బలంగా ఛాతీలో తాకడంతో కింద పడిపోయాడు. వెంటనే గమనించిన స్నేహితులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడని అతని భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.

# టిఆర్ఎస్ హయాంలో ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ కుటుంబ దుస్థితికి మీరే కారణం

**- ఎమ్మెల్యే సంజయ్ ని నిలదీసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలమ్ మూల రాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్ కుటుంబ దీన పరిస్థితికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో మూలరాంపూర్ గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ సుంచు సంతోష్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని అప్పులు చేసి మరీ గ్రామాభివృద్ధి చేసి అప్పటి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న విషయం యావత్ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ప్రొసీడింగ్ లు మాత్రమే ఇచ్చి బిల్లులు ఇప్పించకుండా చేతులు దులుపుకున్న అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు. మీరు చెల్లించని పెండింగ్ బిల్లులు ఇప్పుడు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్లతో కలిసి పోలీస్ స్టేషన్ల ముందు ధర్నాలు చేయడం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఏ సర్పంచ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయో ఒకసారి చెప్పే ధైర్యం ఉందా సంజయ్ నీకు అని సూటిగా ప్రశ్నిం చారు. త్వరలోనే మాజీ సర్పంచ్ల పెండిం గ్ బిల్లులు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు గుర్తు చేశారు

## లాభనష్టాలు కొలమానం కాదు... మెరుగైన బోనస్ ఆశిస్తున్నాం

**- పర్మనెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి**

**పాలకుర్తి ప్రభాత వార్త :**



కార్మికులకు న్యాయంగా రావలసిన హక్కులు డిమాండ్ల విషయంలో లాభనష్టాలు కొలమానం కాదని పర్మనెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గత రెండు రోజుల నుండి కంపెనీ ఆవరణలో రిలే నిరాహార దీక్షలను యూనియన్ నాయకులు చేపట్టారు. రెండో రోజు దీక్ష విరమణ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుడు కంపెనీ ఎదుగుదల కొరకు రక్తం ధారపోస్తున్నారని వారి శ్రమను యాజమాన్యం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం బోనస్ విషయంలో అల్ట్రాటెక్ యాజమాన్యం వైఖరి పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే బోనస్ ఇవ్వాలని తాము స్థానిక అధికారులైనటువంటి ప్లాంటెడ్ శ్రీనివాస్ రెడ్డి హెచ్ ఆర్ ఏ వి పి పరచ పార్థసారథి ఇవ్వాలని కోరడం జరిగిందని వారు ఈ సమస్యను టాప్ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకోవడం జరిగిందని అన్నారు. యాజమాన్యం ఇచ్చిన రెండు రోజుల గడువు ముగిసిందని కాబట్టి మెరుగైన బోనస్ కొరకు ఆశిస్తున్నామని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఆమరణ నిరాహార దీక్షను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. కొంతమంది చేస్తున్నటువంటి తప్పుడు ఆరోపణలు నిజం లేదని స్థానిక శాసనసభ్యులు మఖాన్ సింగ్ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బోనస్ సాధించడంలో పూర్తి బాధ్యత యూనియన్ వహిస్తుందని ఆయన వివరించారు. కొత్త యాజమాన్యం పై కార్మికులు పెట్టుకున్న నమ్మకం వమ్ము కాదని తమ ఆశిస్తున్నామని యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రెండో రోజు దీక్షకు సమీప గ్రామాలకు చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు.

## సమగ్ర సర్వే సమాచారం సేకరణ సకల ఏర్పాట్లు పూర్తి

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 6వ తేది నుంచి పక్షం రోజుల పాటు ప్రయోగాత్మకంగా నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర సర్వేకు సంబంధించిన ఏర్పాట్లు సంపూర్ణంగా పూర్తయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. సర్వే కార్యక్రమంలో భాగంగా మొదటి 3 రోజులు ఎండపల్లి మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో గల కుటుంబాల సంఖ్యను కనుకొనేందుకు ఇండ్లకు క్రమసంఖ్య స్టిక్కర్లను వేయనున్నారు. అనంతరం సర్వే ప్రాంతం ప్రారంభం అవుతుందని తెలిపారు. సమగ్ర సమాచార సేకరణలో 100 శాతం కచ్చితత్వంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను సమగ్రవంతంగా చేపట్టాలని ఎన్యుమరేటర్లకు సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పొరపాట్లు, దిద్దుబాట్లు తావు లేకుండా సర్వేలో వివిధ సామాజిక వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు.

## ఫ్లెక్సీలు చింపడం చేతకానితనం

**- కార్మికులకు హరన్న చేస్తున్న పనులను చూసి ఓర్వలేకనే కుట్రలు**

**- కేశోరం కాంట్రాక్ట్ కార్మిక ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్**

**పాలకుర్తి ప్రభాతవార్త :**



బసంత నగర్ కర్మాగార కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి కార్మికులకు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు చేస్తున్న పనులను ఓర్వలేకనే దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారని. కాంట్రాక్ట్ కార్మిక ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ అన్నారు. కార్మికులు హరిమీద ఉన్న అభిమానంతోటి బస్టాండ్ ప్రాంగణంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకుంటే గుర్తు తెలియని వ్యక్తులు ఇప్పటికి మూడుసార్లు చింపడం చేతగాని తనమని, ఇటువంటి చెత్త రాజకీయాలు చేస్తూ బసంత్ నగర్కు ఉన్నా మాంచి పేరును చెడగొడుతున్నారని, దమ్ముంటే కార్మికుల పక్షాన కొట్లాడి కార్మికులకు, చుట్టుపక్క గ్రామ ప్రజలకు మేలు చేయాలి కానీ ఈ పిరికిపంద పనులు ఏంటని ప్రశ్నించారు. ఐతే ఇకముందు ఇలాంటి చిల్లర పనులు చేయరాదని హితవు పలికారు .ఈ కార్యక్రమంలో మాదాసు శ్రీనివాస్ వెంట బత్తిని సతీష్, పెద్దపల్లి నాగరాజు, పెద్దపల్లి సతీష్, కందే స్వామి, కొమ్ము శ్రీనివాస్, చంద్రమోహన్, మంత్రి శంకర్, చిలకని శీను, సార్ల సమ్మయ్య, గణేష్ స్వామి లతోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ వ్యవహారంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా యూనియన్ నాయకులు ఫిర్యాదు చేశారు

## నాణ్యతతో కూడిన నిర్మాణం పనులు చేపట్టాలి

**సుల్తానాబాద్ ప్రభాతవార్త :**



రోడ్డు పనులు నాణ్యతతో నిబంధనల ప్రకారం చేపట్టాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని చెరువు కట్ట నుండి నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డు ను ఏ ఈ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ప్రజలకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో స్థానిక పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రమణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నారని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్మాణ పనులను చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. నిత్యం రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తామని ప్రతి మెటీరియల్ నాణ్యత ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిషాద్ రఫీక్, మున్సిపల్ సిబ్బంది కాలనీ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## నూతన అధ్యక్షునికి సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా పట్టణానికి చెందిన నన్నపనేని సేనాపతి రాజ్ ఎన్నికయ్యారు. సేనాపతి రాజ్ ను మిత్రులు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల రంజిత్ బిజెపి సీనియర్ నాయకులు గిన్నెల అశోక్ భీమనతి శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు గుర్రాల ప్రవీణ్ బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్ శ్రీనివాస్ సాయి ప్రభాకర్ ఈరవేణి నరసయ్య కొండన్న కలికోట మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న2024 అవార్డును అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయస్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు. అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని, అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతోమంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి కుమారస్వామి, కోశాధికారి అందే రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, చెన్న విశ్వనాథం, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, వయో వృధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎక్కల దేవి గంగాధర్, పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 7న జగిత్యాలలోని ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాది కల్పన అధికారిణి సత్తమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్లోని కె.ఎల్ ప్రైవేట్ కంపెనీలో వేర్హౌస్ అసోసియేట్ (పికింగ్, పాకింగ్, స్టోయింగ్, లోడింగ్, అన్లోడింగ్) 300 మందికి ఉద్యోగావకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు

# బిజెపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

-బీర్‌పూర్ మండల బూత్ స్థాయి సభ్యత్వ నమోదులో పాల్గొన్న
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్ గ్రామంలో బిజెపి బూత్‌స్థాయి ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ బిజెపి ప్రాథమిక సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ప్రతి బూత్‌లలో బూత్ అధ్యక్షులు బాధ్యత తీసుకొని సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని తెలిపారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన కార్యకర్తలు క్రియాశీలక కార్యకర్తలుగా గుర్తింపబడుతారని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునేవారు ఆక్టివ్‌గా ఉండాలని జిల్లాస్థాయి నాయకత్వం నుండి ఆశీర్వాదాలు మద్దతు తప్పకుండా ఉంటుందని కార్యకర్తల గెలుపు కోసం కష్టపడి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బీర్‌పూర్ మండల అధ్యక్షులు ఆడేపు నర్సయ్య,ప్రధాన కార్యదర్శి మహేష్‌యాదవ్,కందుకూరి లక్ష్మణ్, బీర్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పా రమేష్,శక్తి కేంద్ర ఇంచార్జీ బండారి రవి,బిజెపి సీనియర్ నాయకులు బసవరాజుల సంతోష్, ఒగుల అజయ్,మిట్టపల్లి నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ పర్యటనకు గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జపాన్ పర్యటనకు ఎంపికైన విద్యార్థిని కలికోట శ్రీజను కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లాలోని తెలంగాణ మోడల్ స్కూల్ గొల్లపల్లికి చెందిన ఇంటర్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె.శ్రీజ జపాన్ సకుర పర్యటనకు ఎంపిక య్యారు. ఇన్‌స్పైర్ జాతీయస్థాయి మేళాలో పాల్గొన్న విద్యార్థులకు పాల్గొనేందుకు అవకాశం ఇస్తోంది. జాతీయస్థాయి అవార్డు విజేతలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురు విద్యార్థులను ఈ సంవత్సరం జపాన్ సైన్స్ హైస్కూల్ ప్రోగ్రాం సకురలో పాల్గొనేందుకు ప్రత్యేకంగా ఎంపిక చేసింది. రాష్ట్రవిద్యాశాఖ జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించింది. 33 జిల్లాల నుంచి ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేయగా ఇందులో గొల్లపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన కలికోట శ్రీజకు చోటు దక్కింది. నవంబర్ 10 నుంచి 16 వరకు జరిగే సకురా కార్యక్రమంలో వారం పాటు జపాన్ ఆధునిక శాస్త్ర సాంకేతికతలను ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఖర్చులు కేంద్ర ప్రభుత్వం భరించనుంది. మన



జిల్లా నుండి ఎంపికైన విద్యార్థిని శ్రీజను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అభినందించారు. జిల్లా విద్యార్థిని జపాన్ పర్యటనకు ఎంపికకావడంపై డిఈవో డా.జగన్మోహన్‌రెడ్డి, సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, సంతోషం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ధర్మపురి సెక్టార్ సిడిపివో వాణిశ్రీ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి,కొల్వాయి,తుంగూర్ గ్రామాలలో అంగన్వాడీ సెంటర్లను ధర్మపురి సెక్టార్ సిడిపివో వాణిశ్రీ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు,పిల్లలకు గర్భిణీలకు అందజేస్తున్న ఆహారాలు రిజిస్టర్‌లను రికార్డులను పరిశీలించారు. తనిఖీలో భాగంగా గతంలో గర్భిణీగా ఉన్నప్పుడు అంగన్వాడీ సెంటర్ ద్వారా బలమైన ఆరోగ్యవంతమైన పాపకు జన్మనిచ్చినటువంటి దంపతులు కమ్మల రవళి,వంశీకృష్ణ దంపతులు కూతురు నామకరణ మహోత్సవం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు తన తోటి అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి నామకరణ మహోత్సవంలో పాల్గొన్నారు. అంగన్వాడీల సూచనలు పాటిస్తూ తగిన పౌష్టికాహారం తీసుకుంటే మంచి బలమైన పిల్లలు కలుగుతారని ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్తలు తమ గ్రామాలలో గర్భవతులకు తగు సూచనలు ఇస్తూ ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జగిత్యాల విద్యార్థి ఎంపిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 8 నుంచి 10 వరకు జరగనున్న అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మ వాడకు చెందిన కొక్కు మణికంఠ కరీంనగర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. కొక్కు మణికంఠ కరీంనగర్‌లోని కోట ఇన్స్టిట్యూట్‌లో ఇంటర్ చదువుతున్నాడు. ఈ సందర్భంగా కొక్కు మణికంఠను కోట కళాశాల చైర్మన్ డి.అంజిరెడ్డి ప్రిన్సిపల్ సుదర్శన్, అధ్యాపక బృందం అభినందించారు.

## వైభవంగా గంగా హారతి

ధర్మపురి,ప్రభాతవార్త :



కార్తీకమాసం సందర్భంగా గంగా హారతి కార్యక్రమంలో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 4వ రోజు గోదావరి నదికి హారతి నిచ్చారు. సాయంత్రం వేళలో దేవస్థానం నుండి అర్చకులు అధికారులు స్థానిక శారద మండలి సభ్యులు,తిరుమల సేవ గ్రూప్ సభ్యులు,ఇతర భక్తులు మంగళ వాయిద్యాలతో గోదావరి నది వెళ్లారు. గోదావరి తీరాన అర్చకులు పూజలు నిర్వహించి గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు గోదావరి నదిలో దీపాలను వదిలారు.

## టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యుడిగా భార్గవరాం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ సభ్యుడుగా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఒరగంటి భార్గవరాంను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి మండలానికి చెందిన ఒరగంటి భార్గవ్‌రాంను పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా భార్గవరాం మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక స్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ సేకరణ చేపించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అందరి సహకారంతో పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని అన్నారు. భార్గవరాంకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

జగిత్యాల వార్త

## ప్రమాదంలో గాయపడిన బాధితుడికి పరామర్శ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన బోద్దుల నరసయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తన కార్యకర్తల ద్వారా తెలుసుకొని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులపల్లి మాజీ ఎంపిటిసి సృజన్,సుశీల్,మాజీ సర్పంచ్ శీలం రవిగౌడ్,తదితరులు ఉన్నారు.

## ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అక్షర హైస్కూల్ విద్యార్థిని

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థిని చెట్ల శ్రీజ ఇటీవల నిర్వహించిన ఎస్‌జిఎఫ్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి వాలీబాల్ పోటీలో ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు అక్షర పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఈనెల 6వ తేదిన జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాలలో నిర్వహించే వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినికి కరస్పాండెంట్ మారుతి ప్రిన్సిపల్ నిరంజన్,పిఈటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,కొల్వాయి గ్రామస్తులు అభినందించారు.

## అదనపు కలెక్టర్ బిఎస్ లతను స్వాగతించిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన బిఎస్ లతను టిఎన్జీవో జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ఉద్యోగులందరం సమన్వయంతో పనిచేసి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు అమరేందర్‌రెడ్డి, సాహెద్‌బాబు, రవిచంద్ర, రవీందర్, రాజేందర్, రవికుమార్, రాములు, సుగుణాకర్, మధుకర్, వెంకట పవన్, హరిప్రసాద్, శరత్‌శ్రీనివాస్, శ్రీకాంత్, మమత, శైలజ, శ్రావణి, శివాని, రజ శ్రీ, ఇంద్రజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అసలైన అర్హులను గుర్తించడానికే సమగ్ర కుటుంబ సర్వే

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**

మెటుపల్లి అర్బన్,
ప్రభాతవార్త ,నవంబర్05::



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అసలైన అర్హులకు అందించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపడుతోందని, ప్రజలు ఈ సర్వేకు సంపూర్ణంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు. మంగళవారం పాత్రికేయులకు పత్రిక ప్రకటనను ఆయన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన ఇంటింటి సమగ్ర సర్వేకు సర్వం సిద్ధమైందన్నారు. ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది సేవలను వినియోగించుకోవాలని సర్కారు నిర్ణయించిందని తెలిపారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు కుల గణన సమగ్ర సర్వే నిర్వహించనున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో సమగ్ర సర్వే నిర్వహించకపోవడంతో అసలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి అసలైన అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సంపూర్ణంగా సహకరించి అడిగిన ప్రతి వివరాలను అందించాలని కోరారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం పేరిట అర్హులకు కాకుండా కేవలంతో పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను అందించారని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వం అర్హులు అయిన ప్రజలను గుర్తించి పేదలకు మాత్రమే ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కోరుట్ల నియోజక "వర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాధకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట

**- డీఎస్పీ ఉమామహేశ్వరరావు**

మెటుపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 05:



మాధకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మెటుపల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. మెటుపల్లి పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఉమా మహేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..మెటుపల్లి డివిజన్ పరిధిలో గంజాయి, నాటుసారా, మద్యం అక్రమ రవాణా అరికట్టేందుకు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలో ప్రధాన రోడ్డు మార్గాలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ.. రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు.అలాగే ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ లు చిరంజీవి, అనిల్, కిరణ్, రాజు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను నిర్దేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ (ప్రత్యేక) కమిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పుకు కట్టుబడి అనుగుణంగా సామాజికంగా, ఆర్థికపరంగా వెనుకబాటుతనానికి గురవుతున్న బలహీనవర్గాలకు రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ వివరాల సేకరణలో ఏలాంటి న్యాయపరమైన వివాదాలకు తావు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఏలాంటి భేషజాలకు పోకుండా హైకోర్టు సూచనల మేరకు సిఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని తెలియ చేస్తుందన్నారు

## గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులన అభినందించిన ఏసిపి మడత రమేష్

**8 ఇంక్లైన్ కాలనీ ప్రభాతవాతః**




_నెల 3 తేదీ ఆదివారం నీ యుధ బీ మార్వెల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కూకట్ పల్లి లో జరిగిన ఐదవ కుంపు కరాటే టైక్వాండో జాతీయ స్థాయి కరాటే పోటీలలో కటాస్ విభాగంలో స్పందన పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు బంగారు పతకాలు ఒక విద్యార్థి రజిత పథకం సాధించడం పట్ల గోదావరిఖని ఏసిపి మడత రమేష్ మెడల్స్, సర్టిఫికెట్లను ప్రధానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల అవసరమని తద్వారా శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చని అలాగే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని విద్యార్థి దశలోనే అన్నిట్లో శిక్షణ పొందాలని అన్నారు. చెడు అలవాట్లకు పోకుండా క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కరాటే లో గోల్డ్ మెడల్స్ సాధించిన వి. వర్షిని 9వ తరగతి, కృతిక్ సాయి 7వతరగతి, ప్రశస్త శ్రీ 7 వతరగతి, అక్షరన్ 8వ తరగతి, సుచిత్ర ఆరో తరగతి, శ్రీ చైత్ర 3వ తరగతి, బ్రాంజ్ మెడల్స్ సాధించిన రుత్విక్ మూడో తరగతి శిక్షణ ఇచ్చిన సంపత్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సిఐ ప్రసాదరావు, పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రావు, ఇంచార్జ్ వనిత, రిజ్వానా, సుహాసిని, అమల, మాధవి, నిరుప, హరిత తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేపై శిక్షణా తరగతులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**


బుధవారం నుండి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ ,కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఎన్ టి పి సి మిలీనియం హాల్లో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ, రామగుండం మండల తహసీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాజలింగు, మండల విద్యాధికారి గద్దం చంద్రయ్య , ఎ సి పి శ్రీధర్ ప్రసాద్, టి పి ఎస్ నవీన్ సూపరింటెండెంట్ ఆ్ణ జనేయులు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు.కాగా రేపటి నుండి ఇంటింటికి వస్తున్న సిబ్బందికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని గృహస్తులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ కోరారు. ఆధార్, ఆహార భద్రతా కార్డు, ధరణి తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.



మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఎల్ ఓ సి చెక్కు అందించిన ఎమ్మెల్యే సంజయ్

మెటుపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 05:::



మెటుపల్లి పట్టణానికి చెందిన రాజేష్ కుమార్ కు చికిత్స నిమిత్తం మంజూరైన రెండు లక్షల రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కుని బాధితుడి కుటుంబ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందచేశారు. ఎల్ ఓ సి చెక్కు అందించిన ఎమ్మెల్యే కు బాధితుడి కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు పుల్ల జగన్ గౌడ్, ఆరేళ్ళ రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిన బాధితులకు అండగా ఉంటాం

మెటుపల్లి అర్బన్, ప్రభాతవార్త,నవంబర్ 05::



పట్టణంలో ని అంబేద్కర్ నగర్ లో సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోగా.. ఇట్టి సమాచారం తెలిసిన వెంటనే జువ్వాడ జువ్వాడి నర్సింగరావు మరియూ జువ్వాడి కృష్ణా రావు ఆదేశాల మేరకు ఘటన స్థలానికి వెళ్లి జరిగిన నష్టాన్ని తెలుసుకుని బాధితులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు సంఘటన గురించి ఇంటి సభ్యులను తెలుసుకొని సంబంధిత అధికారులతో తక్షణ సాయం అందేల చర్యలు తీసుకోవాలి సూచించారు ఈ కార్యక్రమంలో జెట్టి లక్ష్మణ్, మహేందర్, ఆనంద్, కైలాస్ ,పాపేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం

మేడిపల్లి, ప్రభాతవార్త :



పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కరీంనగర్ లో జరిగిన ఫీబీసీ పోటీల్లో. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి మనోహర్ 800మీటర్ల పరుగు పందెంలో అంతర్ జిల్లాస్థాయి లో ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయిలో పోటీలకుఎంపిక అయ్యాడు. ఈసందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తి.కరుణ, ఉపాధ్యాయులు శంకర్ ,హరికిరణ్. వేణు మాధవ్, రమేష్ ,నరేందర్ ,మల్లేశం గౌడ్, శ్రీనివాసు శిరిగి అశోక్ లు విద్యార్థి మనోహర్‌ను అభినందించారు

## నాగ పంచమి వేడుకలు

ప్రభాత వార్త ఎలిగేడు :

నాగుల పంచమి పురస్కరించుకొని మహిళలు ప్రొద్దున్నే స్నానాలు ఆచరించి పుట్టలో పాలు పోసి నాగదేవతకు పూజలు చేశారు

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**-రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 05, ప్రభాతవార్త



నేరాల నియంత్రణలో... కేసుల పరిష్కారంలో సీసీ కెమెరాలు బాగా ఉపయోగపడుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో మంగళవారం ఎస్పీ సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.... సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని,గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా జిల్లాలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు .నేరాల నియాత్రణలో కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామలలో రాత్రింబవళ్ల ప్రజలకు రక్షణగా నిలుస్తాయన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ తప్పకుండా ధరించలన్నారు. గ్రామాల్లో ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు పరిష్కారం చేస్తాం అంటూ డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కుల పంచాయతీల పేరుతో కుల బహిష్కరణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అలాంటి వారి సమాచారం పోలీస్ వారికి అందించాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే నిర్భయంగా పోలీస్ వారిని సంప్రదించాలని,గ్రామాల్లో గంజాయి,అసాంఘిక కార్యకలపాపై పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.




# నిర్మల్ జిల్లా టీపీటీఫ్ అధ్యక్షుడు విజయకుమార్ అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

**-టీపీటీఫ్ రాజన్న జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్ రెడ్డి డిమాండ్**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 05, ప్రభాతవార్త :



నిర్మల్ బాగులవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల్ జిల్లా టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు అయిన విజయకుమార్ ను విధులనుండి అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని టీపీటీఫ్ రాజన్న జిల్లా టీపీటీఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తూ సస్పెన్షన్ ను వెంటనే ఎత్తి వేయాలని ప్రభుత్వాన్ని టీపీటీఫ్ రాజన్న జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. దిలావర్పూర్ గ్రామ పరిసరాలలో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా అక్కడి అమాయక రైతులను రెచ్చగొడుతున్నాడని, కంపెనీ విషయంలో అబద్ధపు తప్పుడు ఆరోపణలతో వారికి మద్దతు ఇస్తూ దిలావర్పూర్ మండల గ్రామాలలో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నాడని విజయకుమార్ ను సస్పెండ్ చేయడం సరైనది కాదన్నారు. ఇథనల్ ఫ్యాక్టరీ వల్ల కాలుష్యంతో దిలావర్ పూర్ పరిసరాలు కాలుష్యంతో నిండి పోయి అక్కడి నేల, గాలి, నీరు నిర్వీర్యం అవుతుందని అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని తెలిపారు . ఆ సమస్యను పరిష్కరించకుండా పేద ప్రజల పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తున్న ఒక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధి నిర్వాహణలో ఎలాంటి అలక్ష్యం వహించకుండా విద్యార్థులకు బోధన అందించడంలో కృషిచేస్తున్న విజయకుమార్ ను సస్పెండ్ చేయడం ద్వారా పేద విద్యార్థులకు నష్టం కలిగించే అవకాశం ఉంటుందన్నారు. వెంటనే సస్పెండ్ చేసిన విజయ్ కుమార్ ను విధులలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా బాధ్యులు మైలారం తిరుపతి, నూగురి దేవేందర్, రాజేందర్, ఉపేందర్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు

# మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి

**- తెలంగాణ సాంస్కృతిక సారధి ఎడమన శ్రీధర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని తెలంగాణ సంస్కృతి సారధి ఎడమల శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ముస్తాబాద్ మండలం తుర్కపల్లిలో తెలంగాణ సాంస్కృతి సారధి సారధ్యంలో తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలు ఉచిత బస్సు ను సద్విని చేసుకోవాలన్నారు. గృహ జ్యోతికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని అన్నారు. ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణనీ కాపాడాలని పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. ఇంటి పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు ఈ కళాజాత ప్రదర్శనలో కళాకారులు శ్రీరాములు రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గంభీరావుపేట ప్రభాతవార్త:




గంభీరావుపేట మండల పరిధిలోని శ్రీ గాధ, రాజుపేట ముచ్చర్ల గ్రామాలలో మంగళవారం కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రైతులు లబ్ధి పొందాలని సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి సరైన మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని పేర్కొన్నారు. ఒక బస్తా లో 40 కిలోల 600 గ్రాముల తూకం వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్లు లక్ష్మణరావు, రాజారాం రెడ్డి, అల్లె రాజాం, రాజనర్స, యండి అజాం పాక్స్ డైరెక్టర్ భగవంత రావు, సీఈఓ రాజం, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజు గౌడ్, , పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ రాఘవేంద్ర రెడ్డి, గాడిచర్ల శ్రీనివాస్, ఆవునూరి లక్ష్మయ్య, గుమ్మ రాజం, ఆవునూరి రమేష్, రామయ్య, ఒలాద్రి సురేందర్ రెడ్డి, లచ్చయ్య, నర్సింలు, కల్వకుంట్ల వెంకట్రావు, వేముల గంగా గౌడ్, పరుశరాములు, పల్లె దేవయ్య తోపాటు పలువురు రైతులు హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్‌కు సహకరించాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్కు వినతి పత్రం**

సుల్తానాబాద్ ప్రభాతవార్త....



పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ కు సహకరించాలని పుడా సాధన సమితి సభ్యులు సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ కు వినతి పత్రం సమర్పించారు . ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 165 లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని కలుపుకొని రుడా రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ని ఏర్పాటు చేయడం వల్ల పెద్దపల్లి అస్తిత్వానికి,అభివృద్ధికి గొడ్డలిపెట్టు గా భావిస్తున్నామని, పుడా కోసం చేస్తున్న పోరాటాన్ని వివరించారు. పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పుడా గా మార్చాలని బలపరుస్తూ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. సానుకూలం ఈ కార్యక్రమంలో పుడా సాధన సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..

# పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలి

**- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో ఖరీఫ్ సీజన్ 202425 ధాన్యం పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు కేటా యించాలని పారా బాయిల్డ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్య క్షుడు చేపూరి నాగరాజు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పారా బాయిల్డ్ రైస్ మిల్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించే ధాన్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ త్వరలోనే అందజేస్తామని తెలిపారు. తమకు కేటాయించే ధాన్యానికి మాత్రమే బ్యాంక్ గ్యారంటీ ఇస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా పాత గన్ని బ్యాగుల్లో ధాన్యం పంపాలని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇచ్చే బియ్యానికి సరిపడా కొత్త గన్ని బ్యాగులు ఇవ్వాలని, సన్న ధాన్యం కేటాయించవద్దని కోరారు. 202324 రబీ సీజన్ నిల్వల ప్రాతిపదికన పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో బుస శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.హిందూమత విశ్వాసాల ప్రకారం ప్రతి ఏడాది కార్తీక మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే చవితి తిథి రోజున నాగ పంచమి జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుంది.మహిళలు ఉదయం నుండే గుండారం,పేరపల్లి,రొంపికుంట,నాగారం,జూలపల్లి తదితర గ్రామాల్లో నాగపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామి దేవాలయం ప్రాంగణంలోని నాగదేవతకు అలాగే జూల పల్లి శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయం వద్ద గల నాగులమ్మ



దేవతలకు మహిళలు ఉదయం నుండే భారీ ఎత్తున పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి పూజించారు.అలాగే ఆయా గ్రామాల్లో మహిళలు పుట్టల వద్ద పసుపు,కుంకుమ వేసి పుట్టలో పాలు పోసి తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వేడుకున్నారు.

# రైతువేదిక సాక్షిగా.. రైతులను దూషించిన చరిత్ర... ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిది.. ఒడితల ప్రణవ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అధికార దాహంతో రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘన చరిత్ర హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిదని, ఈరోజు రైతులను పక్కన కూర్చొబెట్టుకుని, కపట ప్రేమ చూపిస్తున్నాడని కౌశిక్‌రెడ్డి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని హుజురాబాద్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం ఒడితల ప్రణవ్, కమలాపూర్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రైతుల పక్షాన ముసలి కన్నీరు కార్చిన తీరును ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల వరిధాన్యం కొనుగోలు చేయకుంటే.. అలసిపోయి, గుండె వరి బస్తాలపై పడి మరణించిన సంఘటనలు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి గుర్తులేవా అంటూ ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతాంగం ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఈ ఖరీఫ్ సీజన్‌లో పండిన ప్రతి వరి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఒడితల ప్రణవ్ రైతాంగానికి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కటుబడి ఉందని, ఒక ఉద్యమద్రోహి, ఉద్యమ పార్టీ అని, చెప్పుకునే వ్యక్తులు బిఆర్ఎస్ పార్టీలో ఎలా కొనసాగుతున్నారో, ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రణవ్ అన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ మాది అని, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ పున:రుద్ఘటించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా పదవిలో ఉండి, రైతు వేదిక సాక్షిగా నాడు రైతు బిడ్డలను దూషించి, బూతులు మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజలు ఇంక మర్చిపోలేదని ప్రణవ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న హయాంలోనే సివిల్ సప్లై శాఖలో అవినీతి, అక్రమాలు జరిగాయని, సుమారు 90శాతం రైస్ మిల్లులు ప్రభుత్వానికి బకాయి పడ్డారని, అందుకే ఈ సారి ప్రభుత్వానికి బకాయిలు చెల్లించని, రైస్ మిల్లులకు ధాన్యం పంపేదిలేదని, ప్రభుత్వం స్పష్టం చేయడం జరిగిందన్నారు. మీలాంటి వాళ్లతో చిల్లర రాజకీయాలు మీ పార్టీ చేయిస్తునదని, రైతులను రాజులను చేసిన ఘన చరిత్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. రుణమాఫీ చేస్తామని, నాడు రైతులను మోసం చేసింది నాటి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కాదా..? అని ప్రణవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన ఘనత పాడి కౌశిక్‌రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో చివరి ధాన్యపు గింజ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందని, రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి తీరుతుందని ప్రణవ్ అన్నారు. కౌశిక్‌రెడ్డి మాటలను నమ్మి, మోసపోయే స్థితిలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు లేరని, ఒడితల ప్రణవ్ ఎద్దేవ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వరిధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రతి రైతుకు గిట్టుబాటు ధర లభిస్తున్నదని, సన్నరకం వరిధాన్యానికి 500 బోనస్ ఇచ్చి తీరుతామని ఒడితల ప్రణవ్ రైతులకు భరోసా ఇచ్చారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం విక్రయాలు జరిగేలా చూడాలి





**రైతులు ఆందోళన చెందద్దు**

**సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయండి**

**డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**కమలాపూర్: ప్రభాత వార్త:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో సమస్యలు ఉంటే రైతులు టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేస్తే పరిష్కారం కు కృషి చేస్తామని డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు.ఐకెపి సెంటర్ లో, రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం తేమ శాతం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి హామీ ఇచ్చారు.రైతులు ఆందోళన చెందద్దు అన్నారు. సన్న రకం దాన్యం వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసే మిల్లు యజమానికి రైతుల సమస్యలు వినిపించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు సజావుగా సాగలని మిల్లు యజమానికి సూచించారు. అమాలి లు మండల వ్యాప్తంగా ఒకే విధమైన కూలి తీసుకోవాలని అమాలీలకు వెంకట్ రెడ్డి సూచించారు.తేమ శాతాన్ని పరిశీలించే పరికరాలు మిల్లు వద్ద ఉండే మరియు ఐకెపి సెంటర్లో ఉండే తేమ శాతాన్ని చూసే పరికరాలను పరిశీలన చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐకెపి, పిఎసిఎస్ కలిపి 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని రైతులు నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్మకాలు సాగించాలన్నారు. 17 శాతం తేమ ఉంటే కొనుగోలు చేయడం సులభం అవుతుందని, ప్రతి మిల్లుకు ఒక ఏఈఓ ను నియమించామని రైతులు ధాన్యం కొనుగోల్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడాల్సి న అవసరం లేదన్నారు. ఆందోళన చెందాల్సి న అవసరం లేదని సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని,రైతులు టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేస్తే పరిష్కారం కు కృషి చేస్తామని డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయాలు జరిగేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్, ఆర్ఐ శ్రీనివాసు, ఏఈఓ ప్రశాంత్, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాక రవీందర్, ఆర్సం సాంబయ్య, కాశీనాథం, చంద్రశేఖర్, బాబు, రాజేందర్, రాజు, రవి, బాలస్వామి, అమాలీలు, ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు ఎన్నికల హామీలు అమలు పరచాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు**

**- కలెక్టర్ కార్యాలయం వద్ద ఒక్క రోజు దీక్షలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికులకు ఎన్నికల హామీలు అమలు పరచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ఒక్క రోజు దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు తదితర డిమాండ్ల సాధనకై రాష్ట్రంలో 34 రోజుల సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సమ్మెకు మద్దతు ప్రకటించి సమ్మె టెంట్ల వద్దకు వచ్చి మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఎత్తిచూపిందని, గత ప్రభుత్వ చివరి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బకాయి వేతనాలకు బడ్జెట్ కేటాయించినప్పటికీ అనేక పంచాయతీలలో కార్మికులకు ఇంకా వేతనాలు ఇవ్వకపోవడంపై చర్యలు చేపట్టలేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు జరుగుతాయని ఎన్నో అశలతో ఎదురు చూస్తున్న పంచాయతీ కార్మికులకు నిరాశే ఎదురైందని అన్నారు. పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి సమస్యలు పరిష్కరించి, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే నవంబర్ 20 తరువాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీపల్లి రవీందర్, ఎండి.ఖాజా, ఉపాధ్యక్షులు అశోక్, లచ్చయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.గౌసోద్దిన్, శ్రీనివాస్, అంబాల లక్ష్మణ్, రాజయ్య, వైద్య సంపత్ రెడ్డి, మల్ల నాగేశ్వర్, నాగరాజు, ముస్తాఫా, రవి, కార్మికులు తదితరులున్నారు.




# పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం అవసరం

**- కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి కృషి**

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**





**కొనరావుపేట, ప్రభాతవార్త:** హిందూ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం అవసరమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కొనరావుపేట మండలంలోని మామిడిపల్లి కోదండ రామస్వామి ఆలయాన్ని మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ మామిడిపల్లి కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. అనంతరం కొనరావుపేట మండల కేంద్రంలో కార్యకర్తలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. మల్కపేట గ్రామంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఆయనను సన్మానించారు. అనంతరం సంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ధర్మారంలో గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి నిధులు అందించాలని కోరగా, నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బిజెపి రాష్ట్ర నాయకులు గోపాడి సురేందర్ రావు, మండల బిజెపి నాయకులు గొట్టే రామచంద్రం, మాజీ జడ్పీటిసి పల్లం అన్నపూర్ణ, బిజెవైఎం నాయకులు బాలాజీ, నాయకులు మోతే గంగారెడ్డి, జింక వెంకటి, తిరుపతి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్, పరశు రాములు, మోహన్ తదితరులున్నారు.

## శరవేగంగా పెండింగ్ లే ఔట్ క్రమబద్ధీకరణ

# దరఖాస్తులను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పెండింగ్ లే ఔట్ క్రమబద్ధీకరన దరఖాస్తులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఎల్1 లాగిన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, పెండింగ్ ఉన్న దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెండవ స్థాయి లాగిన్ ఎల్2లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. స్క్రూటీని పూర్తి చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ఫీజు వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేసి వారిని ఫాలోఅప్ చేస్తూ వేగవంతంగా ప్రభుత్వానికి క్రమబద్ధీకరణ రుసుము చెల్లించేలా చూడాలని, రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ ప్రొసిడింగ్స్‌లను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డిఎల్‌పిఓలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ఉపాధ్యాయ పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి





**కరీంనగర్,ప్రభాత వార్త:** అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని డీఆర్ఓ, ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ ,కరీంనగర్, మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ వో మాట్లాడుతూ ఈనెల 4 నాటికి ఆయా జిల్లాల్లోని 271 మండలాల్లో 2,60,044 మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల నుంచి ఆఫ్ లైన్ లో210, ఆన్ లైన్ లో 58657మొత్తం 58,867 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల కు సంబంధించి 271 మండలాల్లో 18913 మంది నుంచి ఓటరు నమోదుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి 2959 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల, రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు నమోదులో తలెత్తుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. పరిష్కరిస్తామని డీఆర్ఓ స్పష్టం చేశారు. రెసిడెన్షియల్ ఉన్నచోట దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో , రాజకీయ పార్టీల ప్రతినిధులు మడుపు మోహన్ చారి(కాంగ్రెస్), సత్తినేని శ్రీనివాస్ (బీఆర్ఎస్), సిరిసిల్ల అంజయ్య( బీఎస్పీ ), నాంపల్లి శ్రీనివాస్(బిజెపి), ఎం వాసుదేవ రెడ్డి సిపిఐ (ఎం), కళ్యాణపు ఆగయ్య (టీడీపీ), వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుల గణన దేశంలోనే చారిత్రాత్మకం

**సర్వేను విజయవంతం చేయాలి**

**కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు**



**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు బుధవారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు... ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు.. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమన్నారు. అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని స్పష్టం చేశారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు ఆ ప్రకటనలో కోరారు.

## ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి : అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్,ప్రభాత వార్త:** సమగ్ర సర్వేకు సంబంధించి ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సర్వే ఏర్పాట్లపై టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా ఇండ్ల జాబితా సిద్ధం చేసి, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయాలన్నారు. విధులు కేటాయించబడిన సూపర్వైజర్లు 10 శాతం ఇండ్లను తప్పక సందర్శించాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇండ్ల సర్వే తీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సేకరించిన సర్వే సమాచారాన్ని వెంట వెంటనే కంప్యూటర్లో నమోదు చేయాలని అన్నారు. ఇందుకోసం ఎంపీడీవోలు, అధికారులు కంప్యూటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను సమకూర్చుకోవాలని ఆదేశించారు. సర్వేకు కావలసిన స్టేషనరీని ఇప్పటికే ఆయా కేంద్రాలకు పంపించినట్లు తెలిపారు. అధికారులు సంబంధిత ఇండ్ల వివరాలు ప్రజలందరికీ ముందస్తుగా తెలియచేయాలని సూచించారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మలను ఒకే కులస్తులుగా పరిగణించాలి

**విశ్వకర్మ సంఘాల నేతలు**



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** తెలంగాణలో బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీ కులగణనలో విశ్వబ్రాహ్మణ , విశ్వకర్మ లను కులంగా కాకుండా వృత్తులుగా విడదీయడం సరికాదని,ఒకే కులస్తులుగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విశ్వకర్మ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడు బ్రహ్మశ్రీ వేములవాడ ద్రోణాచారి , విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్రహ్మశ్రీ చెల్లోజు రాజు, జిల్లా కన్వీనర్ శ్రీరామోజు రవీంద్ర చారి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీ కమిషన్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను వంచనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విశ్వబ్రాహ్మణులను ఒకే కులస్తులుగా పరిగణించాలని డిమాండ్ చేస్తూ ప్రణాళికా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కుల గణన ఫార్మాట్లో జరిగిన పొరపాటును వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. సాంప్రదాయ వృత్తులైన కమ్మరి వడ్రంగి ఇత్తడి శిల్పి స్వర్ణకార వృత్తులను నిర్వహిస్తున్న వారందరినీ ఒకే జాతులుగా గుర్తించాలని కోరారు . ఇది విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవానికి సంబంధించినదని తెలుపుతూ, పొరపాట్లను సరిదిద్దకుండా కుల గణన జరిపితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు ..రాష్ట్రమంతా నిరసనలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. మీడియా సమావేశఅనంతరం విశ్వకర్మ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి సర్వే ఫార్మేట్ లో జరిగిన పొరపాట్లను వివరించి వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం నగర కన్వీనర్ తిప్పారావు శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు హయగ్రీవ చారి , జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల శివప్రసాద్ , జిల్లా వోప అధ్యక్షుడు గద్దె సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య , వివా జిల్లా అధ్యక్షులు గద్దె జగదీశ్వరాచారి , విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి బ్రహ్మచార్యులు , విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘము జిల్లా అధ్యక్షులు తోవిటి సదానందం , విశ్వకర్మ వేదిక బాధ్యులు శ్రీమంతుల సదానంద్ , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చామనపల్లి లక్ష్మీ శంకరాచారి , ఎలక్ట్రికల్ అండ్ వైండింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాయితోజు పవన్ కుమార్ , జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కో కన్వీనర్స్ కనపర్తి సత్యనారాయణ, నాగసముద్రము శ్రీనివాస్ ,ఉప్పుల సురేష్ చెల్లోజు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## కుల గణన సర్వేలో భాగస్వాములు కావాలి

**కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరో తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వే లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, లోకసభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన ను చేపడుతున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. 6వ తేదీ నుంచి ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్న ఈ సర్వే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలపై నిర్వహించనున్న సమగ్ర సర్వే వల్ల ప్రజానీకానికి మరింత మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరికీ అన్యాయం జరుగదని, సమన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. సర్వే అధికారుల ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని, సమగ్ర సమాచారాన్ని నమోదు చేయించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన కోరారు. సమాచార సేకరణ నిమిత్తం ఇంటి ఇంటికి తిరిగేందుకు వచ్చే సర్వే అధికారులకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సహకరించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** 117 మంది లబ్ధిదారులకు 27,73,592 రుపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కరీంనగర్ క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, కొత్తపెల్లి చైర్మన్ రుద్రరాజు, నగర బి. ఆర్. ఎస్. పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు గందె మహేష్, ఐలేందర్ యాదవ్, తుల బాలయ్య, ఎదుల్ల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, సుధగోని కృష్ణ గౌడ్, దుర్శేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి ఘన స్వాగతం

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** వేములవాడ నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేములవాడ రెండవ బైపాస్ రహదారి వద్ద బండి సంజయ్ కి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నేతృత్వంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంను అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ పర్యటన విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు. వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం, రేగుల సంతోష్ బాబు, గోపు బాలరాజు, చిక్కుడు మల్లేశం, రేగుల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## జితేంధర్‌రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకంజితేంధర్‌రెడ్డి రివ్యూ షోకు భారీ స్పందన

### జితేంధర్‌రెడ్డి అభిమానులు,మిత్రులు పట్టణంలో భారీ ర్యాలీ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జితేంధర్‌రెడ్డి మూవీ రిలీజ్ తర్వాత ప్రతీ ఒక్కరికీ అతడి జీవితం స్ఫూర్తిదాయకంగా మారుతుందని,సమాజానికి ఆయన చేసిన సేవ గుర్తుండిపోతుందని జితేంధర్‌రెడ్డి సినిమా నిర్మాత ముదిగంటి రవీంధర్‌రెడ్డి అన్నారు.జితేంధర్‌రెడ్డి సినిమా ప్రివ్యూ షోను స్థానిక బాలాజీ థియేటర్లో ప్రదర్శించారు.ఈ సందర్భంగా సినిమా యూనిట్ సభ్యులు ప్రేక్షకులతో కలిసి సినిమాను తిలకించారు.నిర్మాత ముదుగంటి రవీంధర్‌రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో జరిగిన నిజాన్ని తెలుసుకోవడం అందరి బాధ్యత అని అలాంటి ఒక నిజాన్ని జితేంధర్‌రెడ్డి సినిమా ద్వారా ఆయన జీవితాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు.భగత్ సింగ్,అల్లూరి సీతారామరాజు లాంటి వాళ్ల చరిత్ర తెలుసుకోవడం ఎంత ముఖ్యమో జితేంధర్‌రెడ్డి గుర్తించి తెలుసుకోవడం కూడా అలాంటిదే అందుకే సినిమా తీయడం జరిగిందని పేర్కొన్నారు.సినిమా దర్శకుడు విరించి వర్మ మాట్లాడుతూ గతంలో తాను ప్రేమ కథా చిత్రాలు చేశానని,వినోదాన్ని పండించడం తనకు ఇష్టం అని,కానీ వాటితోపాటు భావోద్వేగాలతో కూడిన డ్రామాతో సినిమాలు చేయాలని చూస్తున్నామన్నారు.ఆ సమయంలో జితేంధర్‌రెడ్డి కథ వినే అవకాశం కలిగిందని,ఆయనకు సంబంధించిన బుక్ చదివిన తర్వాత నేనే ఈ బయోపిక్ డైరెక్ట్ చేయాలని అనుకున్నానన్నారు.జగిత్యాల గ్రామానికి వెళ్లి ప్రజలను,ఆయన గురించి తెలిసిన ప్రతి ఒక్కరితో మాట్లాడి కథపై అవగాహన చేసుకొన్నాను అని విరించి వర్మ చెప్పారు.హీరో రాకేష్ వర్రే మాట్లాడుతూ గతంలో చాలా సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించానని,హీరోగా నటించే అవకాశం జితేంధర్‌రెడ్డి సినిమా ద్వారా నాకు దక్కిందని అన్నారు.జితేంధర్‌రెడ్డి లాంటి త్యాగశీలి జీవిత చరిత్ర ఆధారంగా తీసిన సినిమాలో తనకు అవకాశం దక్కడం గొప్ప అదృష్టం అని అన్నారు.అంతకుముందు కొత్తబస్టాండ్ టౌన్‌హాల్ నుండి ముదిగంటి జితేంధర్‌రెడ్డి అభిమానులు,మిత్రులు ద్విచక్ర వాహనాల ద్వారా పట్టణంలోని ప్రధాన వీధులు గుండా టపాకాయలు కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించి సినిమా థియేటర్ చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో జితేంధర్‌రెడ్డి,మిత్రులు ఎసిఎస్ రాజు,రాచకొండ శ్రీరాములు,బోయినపల్లి లక్ష్మణరావు,రా మలింగారెడ్డి పాల్గొన్నారు.షోను జితేంధర్‌రెడ్డి అభిమానులు మిత్రులు అధిక సంఖ్యలో వీక్షించారు.

హుజూరాబాద్ వార్త

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ

### కట్టుదిట్టంగా నిర్వహించాలి.. -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

*రామగిరి-ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు త్వరగా డబ్బులు చెల్లింపు అయ్యేలా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని,ప్రతి రోజు వడ్ల తేమ శాతం రికార్డు చేయాలని,ప్రమాణాల ప్రకారం 17 శాతం తేమ రాగానే వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షం వస్తే రైతులకు ధాన్యం నష్టపోకుండా వెంటనే టార్పాలిన్ కవర్లు అందజేయాలని కలెక్టర్ తెలియజేశారు.కమాన్‌పూర్ ఏపిఎం శైలజా శాంతి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### పేదలకు నష్టం కలుగకుండా అధికారులు చొరవ చూపాలి

### ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రజలకు,ముఖ్యంగా పేదలకు ఉపయోగపడే విధంగా,ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు సమగ్ర సర్వే చేపట్టాలని ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ అన్నారు.మంగళవారం పద్మ జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి జరిగే తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ అధికారులు పేదవారికి,మధ్యతరగతి,సామాన్య కుటుంబాలకు ఎలాంటి నష్టం కలుగకుండా సర్వే ఫామ్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు.చిన్న విషయం తప్పుగా నమోదు చేసిన అది పేద మధ్యతరగతి సామాన్య కుటుంబాలకు నష్టం కలిగిస్తుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమగ్ర సర్వేను చేసిందని,ఆ సర్వే పేదలు,మధ్య తరగతి సామాన్య కుటుంబాలకు నష్టం కలిగించిందని ఆరోపించారు.గ్యాస్ కనెక్షన్ లేకున్నా ఉన్నట్లుగా ఉండటానికి ఇల్లు స్థలం లేకపోయినా ఇల్లు స్థలం ఉన్నట్లుగా సమగ్ర సర్వేఫాంలో ఇలాంటి ఎన్నో తప్పులు నమోదు చేశారని దాంతో పేదవారు ఎమ్మార్వో ఆఫీస్‌ల చుట్టూ తిరిగిన ఆ తప్పులు సరికావడం లేదని పద్మ పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి కరెక్షన్ ఆప్షన్ వస్తే చేస్తామంటూ అధికారులు దాటవేస్తున్నారని ఆమె మండిపడ్డారు.ఇలాంటి తప్పుడు నమోదు వల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అనర్హులు అని ప్రభుత్వం అధికారులు తేల్చి చెప్పడంతో వారు నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన సర్వే దాదాపు 10 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సర్వే ప్రతి కుటుంబానికి ప్రయోజనకారిగా ఉండాలని,అందుకు సర్వే సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి. .రూ 30 వేల680 స్వాధీనం..

*.జమ్మికుంట నవంబర్ 5; జమ్మికుంట*



పట్టణంలో ఈ పాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు జమ్మికుంట సిఐ వరంగటి దాడి చేసి పేకాట రాయుళ్లను పట్టుకున్నారు. జమ్మికుంట పట్టణంలో గల నాని మొబైల్ షాప్ పక్కన కత్మండి శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో పత్తాలాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకొని పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి రూ 30680 స్వాధీనం చేసుకున్నారు.సీఐ వరంగంటి రవితో సహా హెడ్ కానిస్టేబుల్ మోహన్, హెచ్ సి సదయ్య, పిసి వేణు, హెచ్ జి యాకూబ్ లతో కలిసి ఇంటిని చెక్ చేయగా అక్కడ మొత్తం ఐదుగురు పేకాట ఆడుతూ పట్టుపడ్డారు.పేకాట ఆడుతున్న వారిలో కాట్మండి శ్రీనివాస్, మర్రి తిరుపతి, గజ్జెల్లి శ్రీనివాస్, బొమ్మరి ఆనంద్ బాబు మహేష్ లు ఉన్నారు. ముగ్గురు వెనక నుండి తప్పించుకున్న వారిలో శ్రీరామ్ రెడ్డి, సతీష్, గజ్జి గోపి అనే వ్యక్తులు ఉన్నారు.అక్కడ మొత్తం రూ30680 నగదు 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సిఐ రవి కేసు నమోదు చేశారు.

## విశ్వకర్మ యోజన గ్రామీణ,పట్టణ ప్రాంత చేతి వృత్తుల వారికి వరం...

*.జమ్మికుంట నవంబర్ 5;*

దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ టెక్నాలజీ సెంటర్ బోనగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ను మంగళవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. జమ్మికుంట కేంద్రంగా సుమారు 5000 మందికి వివిధ రకాల వృత్తులకు సంబంధించి ట్రైనింగ్ అందించి విశ్వకర్మ యోజన పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న శ్రీ టెక్నాలజీ సెంటర్ నిర్వాహకులు శ్రీధర్ ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి, సన్మానించారు. అవసరమైన వారికి రూ .15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5 వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జమ్మికుంట ప్రాంత ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకొని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు విశ్వకర్మ యోజన కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటికాల స్వరూప, తుడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివకుమార్, మోడం రాజు, రావుల శ్రీనివాస్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, పొన్నగంటి రవి, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు జమ్మికుంట ప్రాంత ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకొని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటికాల స్వరూప, తుడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివకుమార్, మోడం రాజు, రావుల శ్రీనివాస్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, పొన్నగంటి రవి, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి రూ ఒక లక్ష ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

*..జమ్మికుంట రూరల్ నవంబర్5;*



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన బొజ్జం తిరుపతిరెడ్డి ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య చికిత్స కోసం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రూ ఒక లక్ష ఆర్థిక సహాయం అందించారు.బాధితుడి చికిత్స ఖర్చుల కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ఎమ్మెల్యే జీతం నుండి రూ 1 లక్ష సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, ఎల్లప్పుడూ ప్రజా సేవకు సిద్ధంగా ఉంటున్న కౌశిక్ రెడ్డికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారు. ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజాసేవలో మార్గదర్శకుడిగా నిలుస్తున్న ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు.

# సీపీఐ శత వార్షికోత్సవాలు వాడవాడలా జరుపుకోవాలి

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

పెద్దపల్లి ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ వంద ఏళ్ళ లో అడుగుపెడుతున్న సందర్భంగా, సిపిఐ శత వార్షికోత్స వాలు వాడవాడల జరుపుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఐఎంఏ సమావేశం మందిరంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా సమితి సమావేశం కామ్రేడ్ గౌతం గోవర్ధన్ అధ్యక్షతన జరుగగా చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణ శంకర్ ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజల పోరాట పోరు పతాక కష్ట జీవులకు అండ సిపిఐ పార్టీ అని వచ్చే డిసెంబర్ 26న సిపిఐ వంద వ సంవత్స ములో అడుగు పెడుతున్న సంధర్భంగా పండగల జరగాలని అన్నారు. భారత దేశం లో జమిలి ఎన్నికలు తీసుకురావడం తో పాటు కులాల మధ్య చిచ్చు పెడ్తూ ప్రధాని పాలన కొన సాగిస్తున్నాడని అన్నారు. ఒక్కొక రాష్ట్రం లో ఒక్కో ఎన్నికల విధానం ఉన్నప్పుడు జామిలి ఎన్నికలు ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. అధ్యక్ష తరహా ఎన్నికల ద్వారా అన్ని రాష్ట్రాలను తమ చెప్పు చేతల్లోకి తీసుకుందామని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉప చట్టం పేరిట తప్పుడు కేసు లు పెట్టి ప్రశ్నించే గొంతు లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రొఫెసర్ సాయి బాబా మరణం ముమ్మాటికీ రాజ్య హత్యే అని అన్నారు. దేశం లో రోజురోజుకి నిత్యావాసారాల ధరలను పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా సమితి సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సహాయ కార్యదర్శి గోసిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. కనకారాజ్, తాళ్లపెల్లి మల్లయ్య, కడారి సునీల్, ఓదెమ్మ, కొడం స్వామి జిల్లా సమితి సభ్యులు అసాల రమ, చంద్రగిరి ఉదయ్, ఇనుముల రాజమోళి, రాజా రత్నం, గట్టయ్య, అరేపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్య, రేణుకుంట్ల ప్రీతమ్ పాల్గొన్నారు..

# హత్య కేసును నీరు కారుస్తున్నారు

**-కేసు నుండి నిందితులను తప్పించే ప్రయత్నం**

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా డబ్ల్యూజేఐ నేతలతో కేంద్ర మంత్రిని కలిసిన ఇల్లందు బాధిత విలేకరి సుదర్శన్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను అరెస్టు చేసే విషయంలో పోలీసులు విచారణ పేరిట కాలయాప నచేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల విలేఖరి నిట్ట సుదర్శన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తెచ్చారు.ఈ కేసులో తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేకుండా పోయిం దన్నారు. తనపై జరిగిన హత్యోదంతంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టే విధంగా సంబంధిత ఉన్నతాధికారులకు సూచన చేయాలని సుదర్శన్ కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మంగళవారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు న్యాలకొండ అనిల్ రావ్, తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి సత్యనారాయణ, దారం జగన్నాథరెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, మొగురం రమేష్ , విలాసాగరపు శ్రీనివాస్ తదితరులతో ఆయన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు. అక్టోబర్ 17న తనపై జరిగిన దాడికి సంబంధించి సూత్రాదారుల్లో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు , రౌడీ షీటర్లు, డీఎస్పీ సమీప బంధువు ఉండడంతో కేసును నీరుగార్చేందుకు శత విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని సుదర్శన్ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.స్థానిక డీఎస్పీ మొదటి నుండి కేసును నీరుగార్చేందుకు, నిందితులను కేసు నుండి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. ఎమ్మెల్యేసమీప బంధువు నాగేశ్వరరావు, అనుచరుడు ఆముదాల ప్రసాద్ ఈ కేసులో ఏ 8 గా ఉన్న విషయాన్ని బాధితుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. తనపై దాడికి సంబంధి స్పష్టమైన ఆధారాలు వీడియో ఫుటేజ్ రూపంలో ఉన్నప్పటికీ,అందులో కొందరిని కేసులో పేర్కొనకుండా డీఎస్పీ కిందిస్థాయి పోలీసులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. తనపై దాడికి పాల్పడిన వారిపై హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ బాధ్యత డీఎస్పీపై ఉన్నప్పటికీ, ఆయన ఆ బాధ్యతను విస్మరిం చారని అన్నారు.సమాజంలో జరిగే తప్పులను ఎత్తిచూపే జర్నలిస్టులపై ఏకంగా దాడులు, హత్యా యత్నాలు జరుగుతున్నా ... అందుకు



సంబంధించిన వీడియోలు కళ్ల ముందు కనబడు తున్నా ... అధికార ఎమ్మెల్యే అండదండలు, పోలీసు ఉన్నతాధికారుల ఆశీస్సులతో తనపై జరిగిన హత్య కేసు నీరు కార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సుదర్శన్ కేంద్రమంత్రికి తెలిపారు. కేసులో పేర్కొన్న నిందితుల ఫోన్ డేటా పరిశీలిస్తే ... వారికి అండగా ఉన్న రాజకీయ నాయకులు, పోలీసు ఉన్నతాధికారుల పాత్ర బయట పడుతుందని,కనుక ఆ దిశగా విచారణ జరిగేలా చూడాలని సుదర్శన్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో నిష్పాక్షిక విచారణ జరిగేలా చూసేందుకు, సంబంధిత అధికారులతో మాట్లాడతానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సుదర్శన్ తో పాటు, డబ్ల్యూజేఐ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

# గ్యారంటీల అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం !

**సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రామిక భవన్లో సిపిఎం పెద్దపెల్లి జిల్లా కమిటీ సమావేశం ఎరవల్లి ముత్యంరావు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఎస్ వీరయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు ఫ్రీ బస్సు పథకం తప్ప ...ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఏవి కూడా ఇప్పటి వరకు అమలు కాలేదని అన్నారు. కాబట్టి వెంటనే ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు బ్లాక్ లను ప్రైవేటుపరం చేయకుండా సింగరేణి సంస్థకే అప్పగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి కానీ ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని, కాబట్టి వెంటనే ఆదిశగా ప్రభుత్వం కృషి చేయాలని, గుర్తు చేశారు . రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని,ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకపోతే రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఎల్లప్పుడు ముందుండి పోరాడుతుందని అందులో ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలని , పిలుపునిచ్చారు. సింగరేణి అభివృద్ధి చెందాలని తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించే విధంగా పోరాటాలు నిర్వహించాలని ప్రైవేటీకరణ ఆపాలని కాంటాక్ట్ కార్మికులందరికీ రెగ్యులరేషన్ చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు, సింగరేణి ఉద్యోగస్తులు అందరికీ సొంతిల్లు అమలు చేయాలని ప్రతి



సింగరేణి ఉద్యోగస్తుల కుటుంబానికి 250 గజాల స్థలం కేటాయించి, 30 లక్షల వడ్డీ లేని రుణం సింగరేణి యాజమాన్యం ఇవ్వాలని. కార్మికులలో, వాడలలో మంచినీటి సౌకర్యం రోడ్లు డ్రైనేజీ రోడ్లు తదితర సమస్యలు సత్వరమే పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జ్యోతి , రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ భూపాల్ ,పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై యాకయ్య , జిల్లా కార్య వర్గ సభ్యులు ఏ ముత్యంరావు , ఏ మహేశ్వరి, ఏం రమాచారి, వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మండే శ్రీనివాస్, మేదరి సారయ్య, బి గణేష్, ఎస్ రవీందర్, అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు ..

## పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన గౌడ సంఘం నాయకులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త



పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఇటీవల నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను కొల్లూరు గ్రామ గౌడ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. గౌడ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు కోరగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఎమ్మెల్యే విజయ రామారావు సహకారంతో గౌడ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బైరి రవి గౌడ్, తోట తిరుపతి గౌడ్, సిరిశెట్టి సారయ్య గౌడ్, తోట అనిల్ గౌడ్, పూల సదయ్య గౌడ్, మరక శ్రీనివాస్ గౌడ్, సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల ఎన్నికల హామీలు అమలు చేయాలి

**- సిఐటియుసి జిల్లా కార్యదర్శి ముత్యంరావు**

పెద్దపల్లి ప్రభాతవార్త :



పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ఒక్క రోజు దీక్షలు నిర్వహించారు జిల్లా కార్యదర్శి ముత్యంరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు కావస్తున్నా పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బకాయి వేతనాలకు బడ్జెట్ కేటాయించినప్పటికీ అనేక పంచాయితీలలో కార్మికులకు ఇంకా వేతనాలు ఇవ్వకపోవడంపై చర్యలు చేపట్టలేదు. సందర్భంగా జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్,ఎండి కాజా అశోక్ ,లచ్చయ్య, గౌసోద్దీన్, శ్రీనివాస్ ,అం బాల, లక్ష్మణ్,రాజయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



# కుల గణన సరే...బడులు నడిచేది ఎట్లా మరి

### ఒంటిపూట బడులతో నష్టపోతున్న విద్యార్థులు
### ..రెండు పూటలు నడిపించాలని కోరుతున్న తల్లిదండ్రులు

చొప్పదండి ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన ఆలోచన బాగానే ఉన్న విద్యార్థులు మాత్రం నష్టపోవాల్సిన పరిస్థితులు ఈ సర్వే మూలంగా నెలకొంటున్నాయి ఈనెల 6 నుండి నవంబర్ 30 వరకు ఈ కుల గణనను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది ఇందులో భాగంగా సర్వేను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులను ఎంపిక చేసి సర్వేకు పంపిస్తున్నారు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులు ఉదయం పూట బడి నడిపించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించిన తర్వాత విద్యార్థులకు మధ్యాహ్నం సెలవులు ప్రకటించి ఉపాధ్యాయులు సర్వే విధులను నిర్వర్తించాలి 6 నుండి 30 తేదీ వరకు సుమారు 20 రోజులకు పైగా విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు సగం మంది ఉపాధ్యాయులను ఉదయము మరో సగం మంది ఉపాధ్యాయులను మధ్యాహ్నము పాఠశాలలో ఉంచి రోజు మొత్తం పాఠశాలలను నడిపించాలని పలువురు తల్లి దండ్రులు కోరుతున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని అన్నారు గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఎలాంటి సెలవులు లేవని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నామని వారికి సంపూర్ణ విద్యను అందించాలని వారు కోరుతున్నారు ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని తల్లి దండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు చొప్పదండి పట్టణంలో సర్వే చేయడానికి అధికారులు 28 మందిని ఎంపిక చేశారు వీరిలో 21 మంది విద్యాశాఖ నుండి ఉపాధ్యాయులు ఉన్నారు. మిగిలిన ఏడుగురు వేరే శాఖల నుండి విధులు నిర్వర్తించేందుకు కేటాయించారు చొప్పదండి మండల పరిధిలోని 16 గ్రామాలలో కుల గణన సర్వే నిర్వహించేందుకు 62 మంది ని ఎంపిక చేయగా వారిలో 48 మంది విద్యాశాఖ నుండి వచ్చిన ఉపాధ్యాయులు సిఆర్పిలు ఉన్నారు మిగిలిన వారిని పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బందిని కార్యాలయ సిబ్బందిని వాడు కుంటున్నారు అధిక మొత్తంలో విద్యాశాఖ నుండే ఉపాధ్యాయులను కేటాయిస్తున్నారు సర్కారు బడులు 15 రోజుల పైబడి ఒంటిపూట బడులు నడిచే అవకాశాలు ఉన్నాయి అధికారులు స్పందించి రెండు పూటలు నడిపించేలా చర్యలు తీసు కోవాలని ప్రభుత్వాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు



## పట్టాదారు అనారోగ్యంతో.....
## ఇంటికెళ్లి సేవలందించిన తహసిల్దార్ నవీన్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త

తండ్రి నుంచి సంక్రమించే ఆస్తిని కొడుకులకు గిఫ్ట్ డిడి చేసేందుకు దరఖాస్తు చేసుకోగా ఆ తండ్రి గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో తాసిల్దార్ మెజిస్ట్రేట్ పినవీన్ కుమార్ స్పందించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని తన సిబ్బందిని పట్టాదారు ఇంటికి తీసుకువెళ్లి తమ సేవలను అందించి రిజిస్ట్రేషన్ ను పూర్తిచేసిన సంఘటన చొప్పదండి మండలంలో చోటుచేసుకుంది ఇంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటన ఎక్కడ చోటు చేసుకోలేదు ఎవరైనా తహసిల్దార్ మెజిస్ట్రేటివ్ తమ వద్దకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు వస్తే తప్పకుండా సంబంధిత వ్యక్తులు మెజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సిందే కానీ కరీంనగర్ జిల్లా చొప్పదండి తాసిల్దార్ పి నవీన్ కుమార్ మరో ముందడుగు వేసిమండలం పరిధిలో గల రాగంపేట రెవిన్యూ గ్రామం లో గల పట్టాదారు అయిన జెరిపోతుల లక్ష్మి భర్త పోచయ్య కుసర్వే నెంబర్ 35తీ/తి, లో విస్తీర్ణం 020 గుంటలు 545/బి లో విస్తీర్ణం 100 గుంటలు మొత్తం విస్తీర్ణం 120 గుంటలు భూమిని తన నలుగురు కుమారులకు గిఫ్ట్ డిడి, అమలుపరుచుటకు స్లాట్ బుక్ చేసుకోగ, పట్టాదారుకు గత మూడు నెలలు నుండి అనారోగ్యం తో మంచన పడడంతోగిఫ్ట్ డీడ్ ని తన కుమారు లకు అమలు చేసేందుకు ఆయనతోపాటు గర్దవర్ ఏ. నాగరాజు ధరణి ఆపరేటర్ మోనిక .స్వామి, సిబ్బంది మహమ్మద్ జమీల్, రెవిన్యూ సిబ్బంది తో తన నివాసానికి వెళ్లి సేవలు అందించారు మండల మెజిస్ట్రేట్ దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడం రాష్ట్ర చరిత్రలో ఇదేమని పలువురు పేర్కొంటున్నారు ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిని పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు



## విద్యార్థు లు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చొప్పదండి ప్రభాతవార్త

విద్యార్థులు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థి దశలో ముఖ్యంగా క్రమశిక్షణ అలవర్చు కోవాలని అన్నారు. పోక్సో మాదకద్ర చట్టాలు, బాలల హక్కులు,బాల్య వివాహాలు ర్యాగింగ్ చట్టాలు పైన అవగాహన కలిగించారు. బాల్య దశలో ముఖ్యంగా టీనేజ్ దశలో తెలిసి తెలియకుండా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలి తెలియజేశారు.పేదలకు కోర్టులు ఉచిత న్యాయ సేవలు అందిస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు , జిల్లా డిఫెన్స్ కౌన్సిలర్ అడ్వకేట్ టి మహేష్ మండల విద్యాధికారి డి శ్రీనివాస్ దీ ఎస్సై గొల్లపల్లి అనూష , ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గుంతలను మరమ్మత్తు చేసి ఇబ్బందులను తొలగించండి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు కింది భాగం నుండి ఎస్సారెస్పీ ఉపకాల్వలు ఉండడంతో రోడ్డు ఇరువైపులా గుంతలు పడి రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు, రోడ్డు ఇరువైపులా లోతైన గుంతలు వల్ల రోడ్డుపై బస్సు ప్రయాణం ఇతర వాహనాల రాకపోకులకు ఇబ్బంది కలుగుతుందని, అంతేకాకుండా ఇదే కాలువ నీటి పై ఆధారపడ్డ మరో రెండు గ్రామాలకు కూడా నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదని, పలుచోట్ల ఏర్పడ్డ గుంతలను మరమ్మతు చేయాలనీ , వచ్చే వేసవి లోగా పంటలకు ఇబ్బంది కలగకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు, ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు గ్రామానికి చెందిన బాస వేణి విష్ణు, చీకట్ల రవీందర్, అమరేందర్ రవీందర్ లు తెలిపారు

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ఫైర్ స్టేషన్ ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ కిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై పలు ప్రదర్శనలు నిర్వహించి ప్రదర్శించారు కొన్ని ప్రమాదాలను ఏ విధంగా నివారించాలి అని ప్రత్యేకంగా విద్యార్థులకు కళ్లకు కట్టినట్లుగా చూపించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పాఠశాల ఇన్చార్జి మేడి శంబయ్య గౌడ్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పశువులకుగాలికుంటు నివారణ టీకాలను వేయించాలి

మల్యాల/ప్రభాతవార్త



పశువులకు రైతులు గాలికుంటు నివారణ టీకాలను వేయించాలని రాష్ట్ర వెటర్నరీ మానిటరింగ్ అధికారి లక్ష్మారెడ్డి అన్నారు, మంగళవారం మండలంలోని గుడి పేటలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల శిబిరాన్ని ఆయన సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ వ్యాధి టీకాలను వేయించాలని లేనియెడల ఈ వ్యాధి వలన వచ్చే నష్టాలపై అవగాహన కల్పించారు, కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి మనోహర్, మండల పశు వైద్యాధికారి రాజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ బాబు పాల్గొన్నారు

## అసంపూర్తి పనులతో దుమ్ము రేపుతున్న రోడ్లు

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల బ్లాక్ బైపాస్ నుండి పెగడపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు అసంపూర్తిగా కొనసాగడం వల్ల ఈ రోడ్డుపై ప్రయాణం నరకం గా మారిందని వాహనదారులు వాపోతున్నారు, తారు రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా పాత తారును తొలగించి మరమ్మతు చేసే పనులు మధ్యలోనే ఆగిపోవడంతో కంకర రాళ్లు తేలి రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది, ద్విచక్ర వాహనదారులు కూడా ఈ రోడ్డుపై వాహనం నడపడం కష్టతరంగా మారింది, అంతేకాకుండా పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల ఈ రోడ్డు వెంట ఏ వాహనం వెళ్లిన దుమ్ము చెలరేగి అనారోగ్యాల పాలవుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పనులను వెంటనే జరిపించాలని పలువురు కోరుతున్నారు

# కొనరావుపేట అభివృద్ధికి కృషి చేస్తా

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కొనరావుపేట గ్రామస్తులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెనుకబడిన మండల కేంద్రం కొనరావుపేటని, గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని, గ్రామంలోని ప్రధాన రోడ్లన్ని శిథిలావస్థకు చేరుకొని, గ్రామస్తులకు ఇబ్బందిగా మారాయని, వెంటనే గ్రామంలోని ప్రధాన రోడ్డుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి కొనరావుపేట గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కేంద్ర మంత్రిని కోరారు. వెంటనే ఆయన స్పందించి, కొనరావుపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## లింగంపేటలో ఉపాధి హామీ గ్రామ సభ

చందుర్తి, ప్రభాతవార్త.




చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో మంగళవారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిఓ రాజయ్య మాట్లాడుతూ 2025-26 సంవత్సరంలో గ్రామంలో చేపట్టాల్సిన నూతన పనుల వివరాలను గ్రామ సభలో తీర్మాణించారు. ఇంతకు ముందు గ్రామంలో చేపట్టిన పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈసి అశ్విని, సాంకేతిక సహాయకులు నాగరాజు, పంచాయతీ కార్యదర్శి లింగమూర్తి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటులో పొరపాట్లను సవరించాలి

**- మధ్యాహ్న భోజన విరామ సమయంలో**

**ఎంఆర్సి భవనం ముందు నిరసన**

వేములవాడ, ప్రభాతవార్త.

జీవో 25 మార్గదర్శకాలను విస్మరిస్తూ జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులోని పొరపాట్లను సవరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఐక్య వేదిక నాయకులు కోరారు. అక్రమ సర్దుబాటులను వెంటనే సవరించాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో వేములవాడలోని ఎంఆర్సి భవనం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంఇఓ బన్నాజీ కిషన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.



ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ జీవో 25కు విరుద్ధంగా మండలంలో ఉపాధ్యాయుల సర్దుబాటు జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉపాధ్యాయుల సర్దుబాటులో గ్రామ పంచాయతీ నుంచి గ్రామ పంచాయతీకి, కాంప్లెక్స్ నుంచి కాంప్లెక్స్‌కు, మండలం నుంచి మండలంకు సర్దుబాటు చేయాలని, ప్రాథమిక నియమాలను ఉల్లంఘించడం జరిగిందని అన్నారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిశీలించి, పరిష్కరించాలని, లేకపోతే ఉపాధ్యాయ ఐక్య వేదిక సమస్యల సాధనకై తదుపరి కార్యాచరణ చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఐక్య వేదిక జిల్లా కో కన్వీనర్ విక్కుర్తి లక్ష్మీనారాయణ, విక్కుర్తి అంజయ్య, దూస సంతోష్, ఉరడి రవి, సంగం శ్రీనివాస్, శ్రీరామ శ్రీనివాస్, ఎలగందుల మహేష్, బొజ్జ కృష్ణ తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు నర్సింగాపూర్ విద్యార్థిని

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అర్షనపల్లి అక్షయ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైంది. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ స్థాయిలో నిర్వహించిన లాంగ్ జంప్, హై జంప్, అథ్లెటిక్స్ పోటీలలో ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని అక్షయ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. సోమవారం కరీంనగర్ జిల్లా రీజినల్ స్పోర్ట్స్ సెంటర్‌లో జోనల్ స్థాయిలో నిర్వహించిన లాంగ్ జంప్, హైజంప్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అక్షయ ద్వితీయ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న లాంగ్ జంప్ పోటీలలో పాల్గొననున్న అక్షయను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు అనిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామస్తులు అభినందించారు.

## విద్యుత్ ప్రమాద బాధిత అండగా ఉంటాం

**- సెస్ వైస్ చైర్మన్ తిరుపతి**

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యుత్ ప్రమాదాల్లో గాయపడ్డ వారికి, దురదృష్ట వశాత్తు మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. ఏడాది క్రితం మండలంలోని బూక్య రెడ్డి తండా గ్రామానికి చెందిన భూక్య కిషోర్ (29) విద్యుదాఘాతంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి సెస్ నుంచి మంజూరైన 5లక్షల రూపాయల చెక్‌ను మృతుడి భార్య విజయకు మంగళవారం సెస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉండేందుకు సెస్ నుంచి రూ.5లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. రూ.4.50లక్షలు కుటుంబ సభ్యుల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్‌తోపాటు రూ.50వేలు ఖర్చుల నిమిత్తం విడివిడిగా చెక్కులు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ దివ్య, ఎల్లారెడ్డిపేట సెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు నరేష్ నాయక్, నాయకులు తిరుపతి నాయక్, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత గంజాయికి దూరంగా ఉండాలి

చందుర్తి, ప్రభాతవార్త.

యువత గంజాయికి దూరంగా ఉండాలని చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి సర్కిల్ పరిధిలో గంజాయి తాగుతున్నట్లు అనుమానం రావడంతో మంగళవారం ఏడుగురికి టెస్ట్ కిట్ల ద్వారా మూత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో పడి తమ బంగారు భవిష్యత్ పాడు చేసుకుంటున్నారని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లాను మార్చడానికి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి ఉక్కు పాదం మోపడం జరుగుతుందని అన్నారు. గంజాయి నివారణ కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- సింగల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సింగల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్ అన్నారు. కొనరావుపేట మండలం సుద్దాలలో సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవార ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను ఆశ్రయించి ధాన్యం విక్రయిస్తే మోసపోతారని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్ధతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కచ్చకాయల ఎల్లయ్య, బాల్ రెడ్డి, ఉప్పుల గంగయ్య, మహేష్, అంజయ్య తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్ళి అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం జమ్మికుంట, ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్ళి లబ్ధిదారులకు అందజేశారు. పేద, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ఆయన ధృడమైన సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజల ఇండ్ల వద్దకే చేరుకోని సహాయం అందించారు. గ్రామాల్లో చెక్కుల పంపిణీ చేసి, ప్రజలకు ప్రత్యక్షంగా ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన కట్టుబాటును పాడి కౌశిక్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ వారి సంక్షేమానికి తన ప్రాధాన్యతను ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తూ ప్రజలకు తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత దుర్గా ప్రసాద్, ఇల్లందకుంట మాజీ ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, జమ్మికుంట మండల నాయకులు, ఇల్లందకుంట మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మ వారి కి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# సదర్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించటం అభినందనీయం

**- మంథనిలో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యాదవులు**

**- పర్శవేన మోహన్ యాదవ్**

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో యాదవులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే సదర్ పండగను యాదవుల కోరిక మేరకు ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించటం ఎంతో సంతోషకరమని అఖిల భారత యాదవ మహాసభ మంథని మండల అధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్ అన్నారు. ప్రభుత్వం సదర్‌ను రా ష్ట్రపండుగగా గుర్తించినందుకు మంగళవారం మంథనిలో యాదవుల ఆధ్వర్యంలో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్ మాట్లాడుతూ సదర్‌పండుగను రాష్ట్ర పండుగగా చేయాలని గతంలో యాదవులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే సదర్‌ను రాష్ట్ర పండుగగా ప్రకటించటం అభినందనీయమన్నారు. యాదవుల సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకగా నిలచే సదర్‌ను అధికారికంగా నిర్వహించుకోవటం యాదవులకు గర్వకారణనంగా ఉందన్నారు. ఈ సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించే విధంగా సహకరించిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి యాదవుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుత పర్వతాలు యాదవ్, యాదవ సంఘం నాయకులు జాగరి సదానందం యాదవ్, ఒదేలు యాదవ్, బాసా ఆశోక్ యాదవ్, పేరవేన లింగయ్యయాదవ్, గడ్డి కుమార్ యాదవ్, కావటి భూమయ్య యాదవ్, మాదరవేన కిషన్ యాదవ్, కనవేన కుమార్ యాదవ్, శ్రావణ్‌యాదవ్, దొరగొర్ల శ్రీనుయాదవ్, పేరవేన రాజేష్ యాదవ్, పుట్ట రాజయ్యయాదవ్, దాసరి చంద్రమోహన్‌యాదవ్, కావటి సతీష్‌యాదవ్, మదూకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## మంథనిలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



కార్తీకమాసంలో వచ్చే మొదటి చవితిని నాగుల చవితిగా బావించి మంగళవారం మహిళలు పాము పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. మంథని పట్టణంలోని నాగుల సందిలోని నాగుపాము పుట్టలో అదేవిధంగా బోయినిపేటలోని నాగులమ్మ దేవాలయంలో, మండలంలోని గాజులపల్లి గ్రామంలోని సంతాన నాగేంద్రస్వామి దేవాలయంలో అనేక మంది భక్తులు నాగుపాము పుట్టలో పాలు పోసి పూజలుచేశారు. నాగుల చవితిరోజున పాముకు పాలుపోస్తే మానవునిలో విషసర్పం కూడ శేతత్వం పొందుతారని నమ్మకం. కాగా నాగుల చవితిని పురస్కరించుకుని వేలాది మంది భక్తులు పుట్టలో పాలు పోస్తారు కాబట్టి నాగుల సంది వద్ద, అదేవిధంగా బోయినిపేటలోని నాగులమ్మ దేవాయలం పరిసరప్రాంతాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి పారిశుద్ధ్య సిబ్బంది ద్వార పరిసరాలను పరిశుభ్రం చేయించారు. అదేవిధంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. నాగుల సంది వద్ద అదేవిధంగా బోయినిపేటలోని నాగులమ్మ దేవాలయంలో, గాజులపల్లిలోని సంతాన నాగేంద్రస్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు చేశారు.

# లాంగ్ టెన్నిస్‌లో రాష్ట్రస్థాయిలో మంథని విద్యార్థులు ఎదగాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మంథని లాంటి ప్రాంతం నుండి లాంగ్ టెన్నిస్‌లో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎదిగే విధంగా ముందుకు సాగాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి కరీంనగర్ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి అండర్ 14- 17 బాలబాలికల లాంగ్ టెన్నిస్ ఎంపిక పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంథనిలో లాంగ్ టెన్నిస్ ఆడే క్రీడాకారుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సింథటిక్ కోర్టును ఏర్పాటు చేయటానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంత క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో ఎంపికై మంథని ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీరంభట్ల సంతోషిని, కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, ఎస్‌జిఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, లాంగ్ టెన్నిస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బొజ్జ విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి సుంకరి జగదీష్, వ్యాయామ ఉపాధ్యాయులు వల్లంభట్ల శ్రీనివాస్, జనగామ శ్రీవిష్ణు, సీనియర్ క్రీడాకారులు పోతరవేని వినోద్, అట్టెం కిరణ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కరస్పాండెంట్ జాఫర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ ఎంపిక పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 50మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

**- తపస్ ధర్మాగ్రహ దీక్ష**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షత ప్రధాన కార్యదర్శులు పొడగల దేవయ్య బోయినపల్లి ప్రసాద్‌రావులు డిమాండ్ చేశారు.తపస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్మదీక్ష చేపట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 4 డిఎలను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు తమ అవసరాలకు దాచుకున్న జిపిఎఫ్ సంపాదిత సెలవుల మొత్తాలు మెడికల్ రియంబర్స్మెంట్ తదితర బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వొడ్నాల రాజశేఖర్,కార్యదర్శి వీరమల్ల వెంకటరమణ రావులు మాట్లాడుతూ పిఆర్‌సిని వెంటనే మంజూరు చేయాలని,న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర నాయకులు రొట్టే శ్రీనివాస్,ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గుడిసె పూర్ణచందర్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు,నాయకురాళ్లు,అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పేరిట ఒంటిపూట బడులు సరికాదు

**- స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



కుల గణన సర్వే పేరిట 13 రోజులు ఒంటిపూట బడులు నడపడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లె ప్రమాదం ఉందని ఎస్టీయు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్ పేర్కొన్నారు.మంగళవారం గొల్లపల్లి మండలంలో స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ కులగణన సర్వేలో కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం వల్ల ఒంటిపూట బడుపలు నడపాలనే నిబంధనతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందన్నారు.పాఠశాలలను పూర్తిగా మూసివేయకుండా సగం మంది ఉపాధ్యాయులు ఉదయం,సగం మంది ఉపాధ్యాయులు మద్యాహ్నం సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రావాల్సిన పెండింగ్ డిఎలు,మెడికల్,జిపిఎఫ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాస్,గుండెల నరేష్,తదితరులు ఉన్నారు.

## పెంపుడు కుక్కను ఎత్తుకెళ్లిన అగంతకులు

**- తల్లడిల్లి పోతున్న యజమానులు**

మంథని - ప్రభాతవార్త



దొంగలకు ఎత్తుకెళ్లటానికి ఎదైన సరే అన్నట్లుగా ఉంది మంథని మున్సిపల్ పరధిలోని శ్రీరాంనగర్‌కు చెందిన నారాయణ కుటుంబ సభ్యులు ప్రేమతో గత నాలుగు సంవత్సరాల నుండి పెంచుకుంటున్న పెంపుడు కుక్కపిల్లను గుర్తుతెలియని అగంతకులు ఎత్తుకెళ్లారు. ఈనెల 2వ తేదిన ఇంటిలోని గేటు తెరిచి ఉంచటంతో పెంపు కుక్కపిల్ల (హచ్ జాతికి చెందినది) గేటు దాటి రోడ్డుపైకి రావటంతో అక్కడే కాచుకుర్చున్న ముగ్గురు వ్యక్తులు వారిలో ఒక యువతి కూడ ఉంది. వెంటనే ఆ కుక్క పిల్లనను తన చున్నీలో దాచుకుని మోటర్‌సైకిల్‌పైన ఎత్తుకెళ్లారు. కాగా కొద్ది సేపటి తరువాత నారాయణ కుటుంబ సభ్యులు తమ కుక్క పిల్ల కనిపించటం లేదని ఎంతవెతికినా లాభం లేకుండా పోయింది. కాగా అడ్వాపూర్ సమీపంలోని సిసి కెమెరాలో కుక్కపిల్లను మోటర్ సైకిల్‌పపై ఎత్తుకెలుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. కాగా గత నాలుగు సంవత్సరాలుగా పెంచుకుంటున్న కుక్కపిల్లను అగంతకులు ఎత్తుకెల్లటంతో నారాయణ కుటుంబ సభ్యులు కుక్కపిల్ల కోసం తల్లడిల్లుతున్నారు.

## బుగ్గారం నుండి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించండి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్**

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల నుండి బుగ్గారం మండల కేంద్రం నుండి హైదరాబాద్‌కు బస్ సౌకర్యాన్ని కల్పించాలని,బుగ్గారం న రోడ్డు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్ ఆగాలని కోరారు.డిపో మేనేజర్‌కి వినతిపత్రం ఇచ్చిన బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కోరారు.బుగ్గారం నుండి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని బుగ్గారం న రోడ్డు వద్ద ఎక్స్‌ప్రెస్ ఆగుట కొరకు ముందుగా రెండు రోజుల క్రితం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అడుగగానే డిపో మేనేజర్ సునీతతో ఫోన్‌లో బస్ సౌకర్యాల గురించి మాట్లాడిన తరువాత మంగళవారం రోజున బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఇందుకు సానుకూలంగా స్పందించి ఎక్స్‌ప్రెస్ బస్ ఆగుటకు అనుమతులు ఇప్పించారు.రిక్వెస్ట్ స్టాప్ బోర్డును ఏర్పాటు చేసుకొండని చెప్పారు. బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు నగునూరి నర్సాగౌడ్,జంగ శ్రీనివాస్, నగునూరి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ సర్పంచ్‌కు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోజ్జం తిరుపతిరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాచనపల్లిలోని సర్పంచ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స ఖర్చుల కోసం బాదితుడు తిరుపతిరెడ్డికి తన ఎమ్మెల్యే జీతం నుండి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపేన అందించి, తన ఉదార స్వభావాన్ని



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చాటుకున్నారు. అధికారంలో ఉన్న.. ప్రతిపక్షంలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజా సేవలో మార్గదర్శకుడిగా ముందుకు సాగుతున్న కౌశిక్‌రెడ్డి స్ఫూర్తి హుజురాబాద్ నియోజకవర్గ నేతలకు, యువతకు మార్గదర్శకమని, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి అన్నారు. ఆర్థికంగా ఆదుకున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి మాచనపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర ్భంగా కౌశిక్‌రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్, పర్లపల్లి రమేష్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, ఎమ్మెల్సీ బల్మూరి చిత్రపటాలకు పాలాభిషేకం

జమ్మికుంట, ప్రభాత వార్త:



విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం దీపావళి కానుకగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, మహిళా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం 40 శాతం డైట్, కాస్మోటిక్, చార్జీలను పెంచి, మరింత మంచి పౌష్టికాహారం అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసింది. ఇందుకు కృతజ్ఞతగా జమ్మికుంట పట్టణంలోని బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు ఇటీవల డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినందుకు సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిత్రపటానికి ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సలీం, ఎగ్గని శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర, పోతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, చిలివేరు రాజమౌళి, గొట్టే ప్రభుదాస్, చెంచల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజీత్ రెడ్డి, బిసాడి వంశీ, గడ్డం రమేష్, గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్, ఉప్పుల సాంబశివ రెడ్డి, ఎండి. అలీం, లోకిని అంజి, పనికెల శ్రీకాంత్, కొండ రాజు, జీయా ఉల్ ఆలీ, శ్రీను, రాకేష్, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) కమలాపూర్ మండల కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:





టిపిటిఎఫ్ కమలాపూర్ మండల కమిటి ఎన్నికలు నవంబర్ 5న గూడూరు ప్రాథమిక పాఠశాలలో జరిగాయి. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులను టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల రఘుపతి, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రగిరి లక్ష్మయ్య తెలిపారు. కొత్తగా ఎన్నికైన కమిటి అధ్యక్షుడు ఉజ్జేతుల రాజు (జడ్‌పిహెచ్ఎస్ మర్రిప ల్లిగూడెం), కార్యదర్శి లకం భాస్కర్ (యుపిఎస్, నేరెళ్ళ), ఉపాధ్యక్షులు లూనావత్ మురళి మోహన్ (జడ్‌పి హెచ్ఎస్, వంగపల్లి), డి. ప్రభావతి (ప్రాథమిక పాఠశాల కమలాపూర్), బి. శ్రీరాములు (జడ్‌పిహెచ్ఎస్ మాద న్నపేట), కార్యదర్శులు గుమ్మ డి ప్రసాద్ (జడ్‌పిహెచ్ఎస్ శ్రీరాములపల్లి), కె. స్వప్న ( ప్రాథమిక పాఠశాల, గూడూరు), గుగులోతు కాశీరాం (ప్రాథమిక పాఠశాల, మాదన్నపేట), జిల్లా కౌన్సిలర్లు నిగ్గుల బిక్షపతి, పిఎస్ శనిగరం, వెంగళ చంద్రమౌళి, పిఎస్ వంగపల్లి, టి. వెంకటేశ్వర్లు జడ్‌పిహెచ్ఎస్ భీంపల్లి, భైరోజు వెంకటేశ్వర్లు జడ్‌పిహెచ్ఎస్ కమలాపూర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముత్యాల రఘుపతి మాట్లాడుతూ.... సామాజిక ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా విద్యార్థులందరికి సమానమైన, శాస్త్రీయమైన విద్యను అందించడానికి కామన్ స్కూల్ సిస్టమ్ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు రెగ్యులర్ హెడ్ మాస్టర్లను నియమించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ రెవెన్యూ కార్యాలయం ముందు పెన్షనర్లు ఆందోళన నిర్వహించి అనంతరం తహశీల్దార్ కోడం కనకయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జనార్ధన్, గౌరవ అధ్యక్షులు నాగభూషణాచారిలు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించి రెండవ పిఆర్‌సి ని జూలై 2023 నుండి అమలుపరచాలని అన్నారు. అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని, పెన్షనర్ల కమ్యూటేషన్ తగ్గింపుకు 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు కుదించి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తూ పెన్షనర్లకు కూడా ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని వారన్నారు. ప్రతి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్ ను ఏర్పాటు చేసి, ఈహెచ్ఎస్ స్కీం అమలుపరుస్తూ గ్రాట్యూటీ 20 లక్షలకు పెంచుతూ పెన్షనర్లకు మెడికల్ అలవెన్స్ 3000 రూపాయలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, గరిగ చంద్రయ్య, సయ్యద్ మునీరుద్దీన్, భైరి ప్రకాష్, రాయికంటి రామకృష్ణయ్య, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, శీలం మల్లేష్, గౌరిశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి, దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, గాజ గంగయ్య, అబ్దుల్ రహీం, తాళ్ళ రామకృష్ణం, మూల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాజీపేటలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్, ప్రభాతవార్త :



పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గత నెల 15 నుండి నవంబర్ 14 వరకు జరిగే ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరుగుతుంది. జగిత్యాల మండలం హనుమాజీపేట గ్రామంలో మంగళవారం 39 ఆవులు, 129 గేదెలకు గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరం నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారడం మేత మేయలేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని పాడి రైతులకు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, పోరుమల్ల వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి, ఆఫీస్ సబార్డినేట్‌లు అనిత, నయిమ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయ, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో భూసేకరణ నోటిఫికేషన్ గ్రామసభ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో మంగళవారం రోజున రైతులకు ప్రత్యేక గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్ పాల్గొన్నారు. రైతులతో వీరు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ నిర్మాణం నిమిత్తం భూసేకరణ నోటిఫికేషన్‌లో భాగంగా సుమారు నలభై నాలుగు ఎకరాల భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన సర్వే నెంబర్లు, ఏ నెంబర్‌లో ఎంత భూమి ఉన్నదో, ఎవరు అర్హులు, పేర్లు తప్పుగా ఉన్న వాటిని గ్రామసభ సాక్షిగా సరిచేశారు. కాలువ నిర్మాణం కోసం ప్రతి రైతు ప్రభుత్వానికి సహకరించాలని, కోల్పోతున్న భూమి, చెట్లు, వాటర్ పైప్‌లైన్లు, పశువుల పాకలు, బోరువెల్స్ వంటి వాటిని కూడా సర్వే చేయించామన్నారు. భూములు కోల్పోతున్న రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం నిర్ణయించబోయే పరిహారాన్ని వారి అర్హతలను బట్టి నిర్ణయించి పంపిణీ చేయడం జరుగుతుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అన్నారు. ఈ గ్రామసభలో తహశీల్దార్ ముద్దసాని రమేష్, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు, విస్తరణ అధికారి, పంచాయితీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి,మత్తు పదార్థాలను విద్యార్థులు తరిమికొట్టాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :

గంజాయి, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గంజాయి మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని, చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇంచార్జి ఎంఈవో శేఖర్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే






## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాత వార్త:** విద్యార్థులకు సులభమైన పద్ధతుల్లో పాఠాలు బోధిస్తూ వారిని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ బెంగళూరు ఆధ్వర్యంలో వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ నెల 8 వరకు నిర్వహించే వర్క్ షాప్ లో మొదటి రెండు రోజులు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, చివరి రెండు రోజులు బయాలజీ ఉపాధ్యాయులు పాల్గొంటారు. వర్క్ షాప్ లో సరళమైన బోధనా పద్ధతులు, సైన్స్ అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.... ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిలా నేర్చుకుంటూ, ఓపికతో పాఠాలు చెప్పాలన్నారు. వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి మార్గ నిర్దేశనం చేయాలన్నారు. ఎక్కువ సైన్స్ సమాచారం ఆంగ్లంలో ఉందన్నారు.. ప్రతి ఉపాధ్యాయుడు ఆంగ్లంపై పట్టు సాధించాలన్నారు. విజ్ఞాన శాస్త్ర బోధన కుతూహలంగా వుండాలని అన్నారు. ప్రశ్నతోనే మొదలై పిల్లల్లో ఒక ఆసక్తికరంగా బోధించాల్సి న అవసరం వుందనీ తెలిపారు. చుట్టూ పరిసరాల మీద అవగాహన పెంచుకోవాల్సి న ఆవశ్యకతను గురించి చెప్పి మార్పులను గమనించి ముందుకెళ్ళాలన్నారు. పిల్లల్లో ఉన్న శక్తిని వెలికి తీసినపుడే ఆవిష్కరణలు, అద్భుతాలు జరుగుతాయని అభిప్రాయ పడ్డారు. ముందుగా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను గుర్తించి తదనుగుణంగా ముందుకెళ్ళాలని చెప్పారు. విదార్థులు సొంతంగా నేర్చుకునేలా ప్రయోగాల ద్వారా పాఠాలు బోధించాలన్నారు. విద్యార్థులు ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చేసి.. ప్రశ్నించడం, ఆలోచించడం నేర్పించాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్( స్థానిక సంస్థలు) పుఫుల్ దేశాయ్ మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పర్సనల్ గా, ప్రొఫెషనల్ గా ఎంతో మార్పు సాధిస్తారన్నారు. ప్రయోగాన్ని, విజ్ఞాన అంశాలను జోడించి పాఠాలు చెప్పాలన్నారు. తద్వారా మరిచిపోయే అవకాశం ఉండదన్నారు. పోటీ ప్రపంచంలో ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారన్నారు...వర్క్ షాప్ లో కొత్త బోధన పద్ధతులు తెలుసుకొని విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ టీచర్లకు ను మార్గనిర్దేదశనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాఖాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కో ఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, డి.సి. ఇ.బి. కార్యదర్శి మారం స్వదేశీ కుమార్, సైన్సు అధికారి చాడ జయ పాల్ రెడ్డి, మండల విద్యాధికారి ప్రమోద, జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ డా కృపారాణి, రిసోర్సు పర్సన్లు డా వి. జయతీర్థరావు, పద్మప్రభు, పీర్షవళి, కరీమా అంజూమ్, కె.ఎస్. అనంతాచార్య, ఎం. శ్రీనివాస్, ఓదెలు కుమార్,జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 220 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈవియం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మంగళవారం రోజున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్థానిక ధరూర్ క్యాంపులో ఏర్పాటు చేసిన ఈవియం గోదాంలను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, తహశీల్దార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు

**కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చర్యలు**

**ధాన్యం కొనుగోలు వివరాలు ప్రతిరోజు అందించాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**వరి ధాన్యం కొనుగోలు పోస్టర్ ఆవిష్కకరణ**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష**

**సిరిసిల్ల బ్యూరో , నవంబర్ 05, ప్రభాతవార్త :** రైస్ మిల్లుల వద్ద ధాన్యం దించుకోని పక్షంలో వెంటనే తాత్కాలిక (ఇంటర్మీడియట్) గోదాములకు ధాన్యాన్ని తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో కొనుగోలు కేంద్రాల వారిగా ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, లోడింగ్ ఎలా జరుగుతుంది, అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉన్నాయా మొదలగు వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు కోసం మొత్తం 248 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయగా,ఇప్పటి వరకు 246 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని అన్నారు.నాణ్యత ప్రమాణాలు గల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పై కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా రైస్ మిల్లర్లు ధాన్యం దించు కోవడానికి ఇష్టపడని పక్షంలో వెంటనే ప్రభుత్వం గుర్తించిన తాత్కాలిక (ఇంటర్మీడియట్) గోదాములకు సదరు ధాన్యాన్ని తరలించేలా పౌరసరఫరాల శాఖ అధికారి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సిరిసిల్ల జిల్లా అప్పెరల్ పార్కు లోని గోదాములను తాత్కాలిక (ఇంటర్మీడియట్) గోదాములుగా గుర్తించామని, మిల్లర్లు దాన్యం దించుకొని పక్షంలో ఇక్కడికి తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఆరు గంటలకు మించి ధాన్యం వెయిట్ చేయడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దాన్యం కొనుగోలు పై ప్రభుత్వం పట్ల సానుకూలత వచ్చే విధంగా అధికారులు పని చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యం, రైతులకు సకాలంలో చెల్లింపులు, సన్న రకం ధాన్యానికి బోనస్ మొదలగు వివరాలను ప్రతి రోజు అందించాలని అన్నారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు సన్న రకం ధాన్యానికి 500 బోనస్ అందించు (పోస్టర్) గోడప్రతి ని ఆవిష్కరించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,డి.ఆర్.డి. ఓ. శేషాద్రి , డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై రజిత, డి.సి.ఓ. రామకృష్ణ , డి.ఎం.సి. మెప్మ రాజేశం , డి.సి.ఎం.ఎస్. సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364